17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
08 శుక్రవారం, మార్చి 2024 పేజీలు:16

# బద్వేల్ సైకిల్ సవారి ఎవరికో?

## జోరుగా ప్రచారం సాగిస్తున్న రోషన్న,
## టికెట్ ప్రయత్నాలలో మరికొందరు,,
## ఉమ్మడి అభ్యర్థి విషయంలో నాన్చుడు ధోరణి,,,
## తికమక పడుతున్న టిడిపి క్యాడర్,,

కలసపాడు: మేజర్ న్యూస్: కడప జిల్లాలో రాజకీయంగా ప్రత్యేక చరిత్ర కలిగిన బద్వేలు రాజకీయాలు వేడెక్కుతున్నాయి. మరో నెల రోజుల్లో ఎన్నికలు ఉండడంతో బద్వేల్ నియోజకవర్గంలో అధికార వైసిపి లో ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ సుధ ని మరో సారీ అభ్యర్థిగా ప్రకటించడం తొ ప్రచారంలో దూసుకు వెళ్తు న్నారు. మరి తెలుగుదేశం పార్టీ, జన సేన పార్టీ ల పొత్తులో భాగంగా ఉమ్మడి అభ్యర్ది ని ప్రకటించేందుకు నాన్చుడు ధోరణి ప్రదర్శిస్తుండడంతో టిడిపి జనసేన నాయకులు, కార్యకర్తలు తిక మక పడుతున్నారు. ఇటీవల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జిగా రోషన్న ను ప్రకటించడంతో ప్రస్తుతం ఆయన నియోజకవర్గ వ్యాప్తంగా జోరుగా ప్రచారం సాగిస్తున్నారు. అయితే టిడిపి జనసేన పొత్తు ఉండడం తో పొత్తులో భాగంగా ఎవరు ఎక్కడ పోటీ చేస్తారో అర్థం కాని పరిస్థితుల్లో మొదటి విడతలో బద్వేలు నియోజక వర్గం అభ్యర్థి ప్రకటన లేకపోవడంతో బద్వేల్ లో సైకిల్ సవారీ చేసేది ఎవరా అనే అనుమానాలు మొదలయ్యాయి.వైసిపి పార్టీ పోటీ చేసే అభ్యర్థి విషయంలో స్పీడుగా అడుగులు వేస్తూ ప్రజల్లో బలంగా దూసుకు పోతున్న పరిస్థితులలో తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన అభ్యర్థి పేరు ప్రకటించక పోవడం తో కేడర్లో ఒకింత నిరాశ వ్యక్తం అవుతుంది. టిడిపి అభ్యర్థి విషయం లో ఎప్పుడూ అధిష్టానం నాన్సుడు ధోరణి నీనే ప్రదర్శిస్తూ ఉండడం, అభ్యర్థిని ప్రకటించిన తర్వాత ప్రజల్లోకి వెళ్లేందుకు, గెలుపు వ్యూహాలను రచించేందుకు

మిగతా 2 లో

# మామా! అల్లుడా!





2 లో

-కమలాపురం వైసీపీ బరిలో ఎవరు?
-ముఖ్యమంత్రి పోటీ చేస్తారంటూ జోరుగా పుకార్లు,,
-పట్టు వదలని పుత్త నరసింహారెడ్డి,,,
-హ్యాట్రిక్ పై కన్నేసిన ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి
-హ్యాట్రిక్ దాఖలాలు లేవంటున్న రాజకీయ పరిశీలకులు..

## 23కోట్ల అభివృద్ధి పనులను ప్రారంబించిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

వేముల మేజర్ న్యూస్:: వేముల మండలం లో కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి దాదాపు 23 కోట్ల అభివృద్ధి పనులను పాడ ఓ ఎస్ డీ అనిల్ కుమార్ రెడ్డి తో కలిసి ప్రారంబించారు.వేముల మండలం లో గురువారం ఉదయం 6 గంటల నుంచి కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ,పాడ ఓఎస్‌డీ అనిల్‌కుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ నాగెళ్ల సాంబశివారెడ్డి, వేముల జడ్పీటీసీ కోకటం వెంకట బయపురెడ్డి,

మిగతా 7 లో






## వైయస్సార్ చేయూత ద్వారా మహిళలకు ఆర్థికాభివృద్ధి

### జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్



రాయచోటి, మేజర్ న్యూస్ :పేద మహి ళల కోసం ప్రవేశ పెట్టిన వైయస్సార్ చేయూత పథకం ద్వారా మహి ళలు ఆర్థికా వృద్ధి సాధిం చాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ పేర్కొ న్నారు. గురువారం రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనకాపల్లి జిల్లా కశింకోట మండలం పిసినికాడ నుంచి వరుసగా నాలుగో ఏడాది వైఎస్సార్ చేయూత కింద రాష్ట్రవ్యాప్తంగా 26,98,931 మందికి 5,060.49 కోట్ల ఆర్థిక సహాయాన్ని బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లా లోని 80,931మంది అక్కా చెల్లెమ్మలకు 151,75 కోట్లు లబ్ధిని మహిళల ఖాతాలలో జమ చేశారు. అన్నమయ్య జిల్లా స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ,

మిగతా 2 లో

మొదటి పేజీ తరువాయి

# మామా! అల్లుడా!

కమలాపురం,మేజర్ న్యూస్: కడప జిల్లాలో ఇప్పుడు ఎక్కడ చూసినా ఒకటే చర్చ.అంత చర్చకు వచ్చిన నియోజకవర్గం ఏది అనుకుంటున్నారా అదేనండి కడపకు ఆనుకునే ఉన్న కమలాపురం అంత చర్చకు కారణం ఏమిటి అనుకుంటున్నారా ఇంకేముంది ఈసారి మామ స్థానంలో అల్లుడు పోటీ చేస్తారని జోరుగా ప్రచారం ఇంతకీ ఆ అల్లుడు ఎవరు అనుకుంటున్నారా ఇంకెవరో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ అందుకే ఇప్పుడు ఎక్కడ చూసినా కమలాపురం నియోజకవర్గం హార్ట్ టాపిక్ గా ప్రస్తుతం ఎన్నికల దగ్గర పడటంతో ఈ పుకార్ల నేపథ్యంలో కమలాపురం నియోజకవర్గంలో రాజకీయం వేడెక్కుతుంది.నాలుగు సార్లు ఓడిపోయినప్పటికీ ప్రజల్లోనే ఉన్నానంటూ ఈసారి కూడా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిత్వం తనకే నంటు తనను ఆశీర్వదించాలని తాను లోకల్ వాడినని కమలాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పుత్తా నరసింహారెడ్డి ఇప్పటికే నియోజకవర్గంలోని అన్ని మండలాలలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు, అదే ధోరణిలో కమలాపురం ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి తనను మూడోసారి ఆశీర్వదించాలని నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు, దీంతో కమలాపురం నియోజకవర్గం రాజకీయ రసవత్తరంగా మారిపోయింది, అయితే రెండు పార్టీలలో కూడా అధికారికంగా ఇంకా ఎవరికి కూడా అభ్యర్థిత్వం ప్రకటించలేదు. అయినప్పటికీ తామే అభ్యర్థుల మంటూ ఇరు పార్టీలల నాయకులు ఎవరికివారు ఎన్నికల ప్రచార పర్వంలో మునిగి పోయారు, ఇలాంటి తరుణంలో కమలాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే రవిరెడ్డికి కాకుండా, స్వయంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇక్కడ పోటీ చేస్తారని కొంతమంది రాజకీయ విశ్లేషకులు ఊహాగానాలు వ్యక్తం చేస్తున్నారు, అంతేకాకుండా గతంలో ఎప్పుడూ కూడా మూడవసారి ఏ అభ్యర్థి కూడా ఇక్కడ వరుసగా గెలిచిన దాఖలు లేవని చరిత్ర చెబుతోంది. అలాగే తెలుగుదేశం పార్టీలో వీరశివారెడ్డి కూడా పార్టీ టికెట్ ఆశిస్తున్నట్లు ఆయన అభిమానులు తెలియజేస్తున్నారు. ఇలాంటి తరుణంలో పుత్త నరసింహారెడ్డి అటు మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డిని, రాష్ట్ర టిడిపి మాజీ కార్యదర్శి సాయినాథ శర్మను కలుపుకొని పోతే పుత్త నరసింహారెడ్డి గెలుపు నల్లేరు మీద నడక లాంటిదేనని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు, అయితే నియోజకవర్గంలో బలమైన నాయకులు కాబట్టి ఇది ఎంతవరకు సాధ్యమవుతుందో వేచి చూడాలి, అదేవిధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే తనను మూడోసారి కూడా గెలిచే విధంగా చేస్తాయని ఎమ్మెల్యే రవిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు, ఈ నేపథ్యంలో కమలాపురం నియోజకవర్గంలో గెలుపు ఎవరిదో నంటు నియోజకవర్గం ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు, ఇప్పటికే ఇరు పార్టీల నాయకులు రసవత్తరంగా ఎన్నికల ప్రచారంలో కొనసాగుతున్నారు, దీంతో ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఈసారి విజయం తమదంటే తమదని లెక్కలు వేసుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ కమలాపురం నియోజకవర్గంలో గెలుపు ఎవరిదో వేచి చూడాలని కమలాపురం నియోజకవర్గ ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.

### జగన్ పోటీపై సర్వత్రా ఆసక్తి,,,

ఒకవేళ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కమలాపురం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తే జరిగే మార్పులపై జోరుగా చర్చలు కొనసాగుతున్నాయి. పులివెందుల లాగే తమ నియోజకవర్గంలో కూడా అభివృద్ధి చెందుతుందని వైసిపి వారు చెప్తుంటే, ఈసారి ఇక్కడి నుండి ఎవరు పోటీ చేసిన టిడిపి గెలుపు తథ్యమని తెలుగు తమ్ముళ్లు ధీమా వ్యక్తం చేస్తున్నారు. గెలుపోటములు ఎలా ఉన్నా అభ్యర్థులను ప్రకటించి వారు ఎన్నికల రంగంలో దిగేదాకా కమలాపురం నియోజకవర్గం లో రాజకీయాలు ఏమలుపు తీసుకుంటాయో అని పలువురు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పులివెందుల నుండి బరిలో ఉంటారా కమలాపురం పై కన్నేస్తారో వేచి చూడాలి.ం

మొదటి పేజీ తరువాయి

# వైయస్సార్ చేయూత ద్వారా మహిళలకు ఆర్థికాభివృద్ధి

లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ వైయస్సార్ చేయూత కార్యక్రమం ద్వారా 45 నుండి 60 ఏళ్ల మధ్య వయస్సు గల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు ఒక్కొక్కరికి 18,750 రూపాయలు చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళలు ఈ డబ్బును దుర్వినియోగం చేయకుండా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ మరింత అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తోందని, ప్రతి మహిళ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైయస్సార్ చేయూత పథకం ద్వారా అందిస్తున్న ఈ డబ్బుతో మహిళలు కిరాణా షాపు, గేదెలు కొనుగోలు చేసుకుని తద్వారా వచ్చే ఆదాయంతో పిల్లల పోషణ, కుటుంబ పోషణ మెరుగు పరుచుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం వైయస్సార్ చేయూత పథకం ద్వారా జిల్లాలోని 80,931 మంది అక్కా చెల్లెమ్మలకు రూ. 151,75,00,000 రూపాయల మెగా చెక్కును ముఖ్య అతిథుల చేతులమీదుగా లబ్ధిదారులకు అందజేశారు.

మొదటి పేజీ తరువాయి

# బద్వేల్ సైకిల్ సవారి ఎవరికో?

సమయం లేక కేడర్ ఉన్న టిడిపి అనేకసార్లు ఇక్కడ ఓటమిపాలైంది. అయితే ప్రస్తుతం బద్వేల్ బరిలో నిలిచేందుకు టిడిపి తరపున ఇన్చార్జిని ప్రకటించినా ఆశావాహులు కూడా టికెట్ కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.గత ఎన్నికలలో పోటీ చేసి అతి తక్కువ ఓట్లతో అపజయం పాలైన డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్ కు టికెట్ కేటాయిస్తారని అనుకుంటుండగా ఇంజనీర్ గా పనిచేస్తున్న పోరుమామిళ్ల వాస్తవ్యులు ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో డి ఈ గా పనిచేస్తున్న బొజ్జ రోషన్నను తెరమీదకు తెచ్చారు. అయితే రోశన్న తన ఉద్యోగానికి రాజీనామా చేసి గత కొంతకాలంగా బద్వేల్ నియోజకవర్గం లో విస్తృత ప్రచారంలో ఉండగా ఆయనను ఇన్చార్జిగా ప్రకటించారు. ఇప్పటికే ఆయన నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాలలో పర్యటించి తనకు ఓటు వేసి గెలిపించాలని ముమ్మర ప్రచారం చేస్తున్నారు. అలాగే కాశినాయన మండలం లోని పిట్టిగుంట గ్రామనివాసి అయిన నేతికొప్పుల శ్రీలతా ఉద్యోగ రీత్యా తిరుపతి లో పని చేస్తున్నరు .ఆమె భర్త శివారెడ్డి కి బద్వేలు నియోజకవర్గం నందు భారీగా బందు వర్గం ఉండడం, శ్రీలత దళిత వర్గానికి చెందిన వారు అయినందున టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఇంత లోనే మరోకరు పోరుమామిళ్ళ మండలంలోని కాంట్రాక్టర్ పార్థసారధి తెర పైకి వచ్చారు. అయితే ఇప్పటి పరిస్థితుల్లో టిడిపి జనసేన పోత్తు లో భాగంగా బద్వేలు జనసేనకు కేటాయిస్తారా లేక తెలుగుదేశం పార్టీ పోటీ చేస్తుందా అనే క్లారిటీ లేకపోవడంతో ఎవరికి వారు టికెట్ ప్రయత్నాల్లో బిజీ అయిపోయారు. ఒకప్పుడు టిడిపికి కంచుకోటగా ఉన్న ఈ నియోజకవర్గం ప్రస్తుతం వైసిపీ ఖాతాలో ఉండడం, బద్వేలు టిడిపి పెద్దలు ఈసారి ఎలాగైనా బద్వేల్ లో టిడిపి జెండా ఎగరవేసి సత్తా చాటాలని దృఢ నిశ్చయంతో ఉండడంతో టిడిపిలో అభ్యర్థి ఎవరైనా బద్వేలు పోరులో మాత్రం ఈసారి హెూరాహెూరి తప్పదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరి చూడాలి వైసిపి కి పోటీగా బరిలో ఎవరు నిలుస్తారో

# వివక్ష లేని సమాజాన్ని నిర్మిద్దాం - మహిళా సాధికారత సాదిద్దాం

- ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు రెడ్డి

- సమత కో కన్వీనర్ హన్నా ఎస్తేర్



యర్రగుంట్ల మేజర్ న్యూస్: పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో జరిగిన ముందొస్తు మహిళా దినోత్సవం పురస్కరించుకొని గురువారం జరిగిన కార్యక్రమంలోమహిళలు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా అభివృద్ధి చెందాలని జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు రెడ్డి అన్నారు. జిల్లా సమతా కో కన్వీనర్ హన్నా ఎస్తేర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినం అంటే కేవలం కేకులు, చాక్లెట్లు, బహుమతులు ఇవ్వడం మాత్రమే కాదు, అయితే స్త్రీల పట్ల గౌరవం కలిగి మహిళా సాధికారతకు కృషి చేసినప్పుడే నిజమైన మహిళా దినోత్సవం అని అన్నారు. 1908 వ సంవత్సరంలో న్యూయార్క్ లో మహిళా కార్మికులు 15000 మంది రోడ్డు మీదకు వచ్చి రక్తం చిందించి తమ హక్కుల కోసం పోరాడారని ఆయన అన్నారు. పనిగంటలు తగ్గింపు కొరకు, సమాన పనికి సమాన వేతనం కొరకు, ఓటు హక్కు కొరకు వారు ఆనాడు పోరాడిన స్ఫూర్తి ఫలితమే నేటి అంతర్జాతీయ మహిళా దినం అని ఆయన అన్నారు. ఇంటి లోపల ఇంటి బయట మహిళలు ఈనాడు ఎంతగానో కష్టపడుతున్నారని అలాగే ఇంటిలో ఇంటి బయట కూడా వారు హింసింపబడుతున్నారని ఆయన అన్నారు. నేడు పసిపిల్లలు మొదలు ముసలి వాళ్ళ వరకు అత్యాచారాలకు బలవుతున్నారని అన్నారు. ఇటీవల వైజాగ్ లోని ఒక ప్రైవేటు పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఒక విద్యార్థినిపై ఆ పాఠశాల ఉపాధ్యాయుడు లైంగిక దాడి చేయటము సర్వ సమాజం సిగ్గుపడాల్సిన అంశమని ఆయన అన్నారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి సుజన్ కుమార్ మాట్లాడుతూ సమాజం కేవలం స్త్రీల యొక్క బాధ్యతల్ని మాత్రమే గుర్తిస్తుందని వారి అవసరాలను కూడా గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఆడపిల్లలను చిన్నచూపు చూసే వాతావరణం పోవాలని ఆయన హితవు పలికారు. నేషనల్ క్రైమ్ రిపోర్ట్ బ్యూరో స్టాటిస్టిక్స్ ప్రకారము గత ఏడాది నాలుగు లక్షల 45 వేల అత్యాచారాలు ఆడపిల్లలపై దాడి కేసులు నమోదు అయ్యాయని ఆయన అన్నారు. అంటే ప్రతి 50 నిమిషాలకు ఒకరిపై దాడి లేదా అత్యాచారం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా ఉపాధ్యాయిని సుబ్బమ్మ మాట్లాడుతూ చిన్న పిల్లలు తమ బాల్యం నుండే అమ్మకు ఇంటి పనుల్లో స్త్రీ పురుష భేదం లేకుండా సహాయం చేయడము అలవాటు చేసుకోవాలి. వారి భాషలో తిట్లలో స్త్రీలను కించపరిచే విధంగా మాట్లాడడం మానుకోవాలి. స్త్రీల నెలసరి ఇబ్బందులని అలాగే పెద్ద వాళ్ళ సమస్యల్ని అర్థం చేసుకోవాలి. స్త్రీల ఆరోగ్యము ఆహారం పట్ల శ్రద్ధ చూపించాలి. ఉపాధ్యాయిని ప్రమీల మాట్లాడుతూ పని ప్రదేశము చదువుకునే ప్రదేశము ప్రయాణము చేసే చోట్ల తగినన్ని టాయిలెట్స్ యొక్క అవసరత కూడా ఉందని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బాలబయన్న, అధ్యక్షులు శ్రీరాములు మాట్లాడుతూ మహిళలను మనుషులుగా తమ తోటి సహచరులుగా పురుషులు చూసే వాతావరణం రావాలని అన్నారు. వారిని అర్థం చేసుకుని స్త్రీ పురుష సమానత్వం కోసం మనందరం ముందడుగు వేయాలని ఈ సందర్భంగా వారు అన్నారు. అప్పుడే నిజమైన అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు దినేష్, పీటర్, సుజయ్ షాలోం ఉపాధ్యాయులు శశికళ, సుగుణ, చౌడేశ్వరి, పావని, ఈశ్వరయ్య, ప్రభుకుమార్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళల అన్ని రంగాల్లో రాణించాలి - ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీ



వేంపల్లె మేజర్ న్యూస్:మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీ సూచించారు. గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళలు సామాజిక సాధికారతతో పాటు ఆర్థిక సాధికారత సాధించినప్పుడే అభివృద్ధి సాధ్య పడుతుందన్నారు. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ చేయూత, ఆసరా పథకాలు అమలు చేసి మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. తమ గృహాలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యత, రాజకీయ వివిధ రంగాల్లో కూడా రాణించాలని కోరారు. అలాగే బాల్య వివాహాలు అరికట్టేందుకు కృషి చేయాలని, ఇది అందరి బాధ్యతని ఆమె సూచించారు. మహిళా సంఘాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మెహతాజ్, ఐసీడీఎస్ సూపర్వైజర్లు స్వర్ణలత, నాగరత్న, ఏపిఎం బాలస్వామి, మహిళా సమాఖ్య లీడర్లు, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ ప్రజా ఆశీర్వాదయాత్రలో యువ నాయకుడు రితేష్ రెడ్డి

బద్వేల్ మేజర్ న్యూస్ :బద్వేలు నియోజకవర్గం, బద్వేలు మునిసిపాలిటీ పరిధిలోని పూలబావి వీధి, మెయిన్ బజార్, పోరుమామిళ్ళ రోడ్డు,దర్గా వీధి,గొల్లకాజా బావి వీదులలో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో ని ప్రజలకు వివరిస్తూ బద్వేలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జా రోశన్న సైకిల్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరిన యువనేత రితేష్ రెడ్డి కోరారు ఇంటింటా ప్రచార భాగంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ టిడిపి అధికారంలోకి వస్తే ప్రతి ఇంటికి సూపర్ సిక్స్ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు అలాగే రాష్ట్రంలో ప్రజలకు భద్రతతో కూడిన పరిపాలన టిడిపి అందిస్తుందని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో గత 58 నెలలుగా సంక్షేమ పథకాలంటూ అరకొర విదిలిస్తూ పది 10రూ ఇచ్చి వంద రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అరాచకపాలన దౌర్జన్యాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలపై దాడులు ఆక్రమణలు కొనసాగిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఇంత దౌర్భాగ్య పరిస్థితి ఏ ఏ రాష్ట్రంలో ఏ దేశంలో ఏ ప్రభుత్వంలో లేదన్నారు. ప్రజలు ప్రశ్నించే హక్కు లేకుండా వాక్ స్వాతంత్ర్య హక్కును కాల రాస్తున్నారన్నారు.వైసిపి పార్టీకి మరొకసారి అధికారం ఇస్తే రాష్ట్రం సర్వనాశనమవుతుందన్నారు.ప్రజల ప్రభుత్వ ఆస్తులను రాష్ట్రానికి గుండెకాయ లాంటి సచివాలయాన్ని తాకట్టుపెట్టి నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర



పరువును గంగలో కలుపుతున్నారన్నారు. ప్రచారంలో యువనేత రితేష్ రెడ్డి,ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జా రోశన్న మున్సిపల్ మాజీ చైర్మన్ పార్థసారథి మాజీ కౌన్సిలర్ షరీఫ్ సీనియర్ న్యాయవాది పివిఎన్ ప్రసాద్ బద్వేల్ టిడిపి పట్టణ అధ్యక్షులు గుర్రంపాటి వెంగలరెడ్డి రూరల్ అధ్యక్షుడు బసిరెడ్డి రవికుమార్ రెడ్డి (టీవీఎస్ రవి) సీనియర్ టిడిపి నాయకులు నరసింహనాయుడు సింగసాని విజయకుమార్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ చైతన్యలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం బాల్య వివాహాలు అరికట్టాలి

### ఆడపిల్లలు బాగా చదువుకోవా

### ప్రిన్సిపల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి



రాజంపేట మేజర్ న్యూస్: పట్టణ కేంద్రంలోని ఆర్ఎస్ రోడ్డు లో ఉన్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలలో గురువారం ఏజీఎం రమణయ్య, ప్రిన్సిపాల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళ చక్కగా చదువుకోవాలన్నారు. విద్య అనేది స్వేచ్ఛ ఇస్తుందని, ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించాలన్నారు. మహిళ ఆర్థికంగా స్వతంత్రంగా ఉండాలని, ఇందుకోసం కష్టపడి పని చేయాలన్నారు. మహిళలకు కుటుంబం కూడా ఎంతో ముఖ్యమని, వారు అభివృద్ధి చెందేందుకు భర్త, కుటుంబ సభ్యుల సహకారం అవసరమని, కుటుంబం తో ఎక్కువ సమయం గడిపేందుకు సమయం కేటాయించా లన్నారు. ఉద్యోగం చేస్తున్న మహిళలకు చాలా సవాళ్లు ఎదురవుతాయని, అందుకు మహిళలు సిద్ధంగా ఉండాలని, చాలా బలంగా నిలబడాలన్నారు. పిల్లలు, కుటుంబం, పని ఒత్తిడి పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కోవాలని, ప్రతిరోజు కొత్త అంశాలు నేర్చుకోవాల్సి వస్తుందని, అందరితో కలిసిమెలిసి ఉంటూ ముందుకు వెళ్లాలన్నారు. మహిళలు సంతోషంగా ఆరోగ్యంగా ఉండాలని, వారి కోసం కొంత సమయం కేటాయించుకోవాలని, వారి లక్ష్యాలను సాధించుకునేందుకు భగవంతుడు శక్తిని ప్రసాదించాలని కోరుకున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కూడా బాల్యవివాహాలు జరుగుతున్నాయని, మహిళా అధికారులు ప్రతి ఒక్కరూ బాల్యవివాహాల నివారణకు కృషి చేయాలన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహించి బాల్యవివాహాల నివారణ అంశంపై చర్చించాలని, బాల్య వివాహాలు జరగకుండా అరికట్టాలన్నారు. బాలికలందరినీ ఉన్నతంగా చదివించాలని సూచించారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం మహిళ ఉపాధ్యాయులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అనూష, డీన్ వెంకట సుబ్బయ్య, శివ శంకర్, ప్రైమరీ ఇంచార్జ్ కస్తూరి, శివ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



మైదుకూరు మేజర్ న్యూస్:భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్రం కడప శాఖ మరియు అమ్మ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలోమైదుకూరు జాతిపిత మహాత్మా గాంధీ ప్రభుత్వ కార్యాలయ సముదాయంలోని మండల సమైక్య కార్యాలయం నందు ఘనంగా "అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని" నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పిటిసి మెంబర్ "ప్రసన్న లక్ష్మి" మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా బాహ్య ప్రపంచంలో అడుగు పెట్టి తమ ప్రతిభ పతవాలను వెలికి తీసి విజయాలను సొంతం చేసుకోవాలని అన్నారు. వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ "సుజాత" మాట్లాడుతూ మహిళలు తమ లక్ష్యసాధనలో ఎన్ని అవరోధాలునైన ఎదుర్కొనైన చివరకు విజయాలు సాధించేంతవరకు విశ్రమించ కూడదని అన్నారు అంతేకాకుండా ఎట్టి పరిస్థితుల్లోనైనా ఆత్మ స్థైర్యాన్ని కోల్పోకుండా ధైర్యంగా నిలబడాలని "స్త్రీ" సాధికారతను సాధిం చాలని అన్నారు.మై భారత్ వికసిత్ భారత్ – నారి శక్తి ఫిట్నెస్ రన్ కార్య క్రమాల్లో భాగంగా అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ "సుజాత" మరియు జడ్పిటిసి సభ్యురాలు "ప్రసన్న లక్ష్మీ" గారిని శాలువా,మెమోటో తో ఘనంగా సన్మా నించి, కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు వివిధ రకాల ఆటలు నిర్వహించి బహుమతుల తో పాటు పాల్గొన్న ప్రతి మహిళ కు సర్టిఫికెట్లను అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో వాగ్దాడం శివశంకర్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు ఖాజా హుస్సేన్, శివ గంగిరెడ్డి, చంద్రారెడ్డి, రసూల్, నెహ్రూ యువ కేంద్ర వాలంటరీ సురేంద్ర పాల్గొన్నారు.

## చైతన్య స్వచ్ఛంద సంస్థలో మహిళా దినోత్సవ వేడుకలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని దేవత నగర్ నందు గల చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందన్ ఆధ్వర్యంలో ముందస్తు అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమానికి విశిష్ట అతి థులుగా మహిళా డిగ్రీ కళాశాల ఇంగ్లీష్ లెక్చరర్ మోహన వల్లి,ములకల చెరువు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కవితా,మదనపల్లి హైటెక్ బ్యూటీ పార్లర్ నిర్వాహకులు శ్రీమతి సౌమ్య ప్రకాష్,మదనపల్లి మహిళా పోలీస్ నందిని పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థకు ఆడపిల్లలకు బేబీ కటింగ్,అలాగే పదవ తరగతి తర్వాత ఆడపిల్లలకు ఉచిత బ్యూటిషన్ శిక్షణ అందిస్తు ఉపాధి మార్గం చూపిస్తున్న సౌమ్య ప్రకాష్,పిల్లలలో స్ఫూర్తిదాయకమైన కథలతో ప్రేరణ కల్పిస్తూ చదువు యొక్క విలువలను తెలియజేస్తూ తమ వంతు సమయాని కేటాయిస్తున్న మోహన వల్లి తమ కుటుంబంలోని ఎన్నో శుభకార్యాలను చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నందు జరుపుకుంటూ తమ వంతు దాతృత్వాన్ని అంద జేస్తూ అంతే కాకుండా సమాజంలో మరింత మందికి చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ గురించి తెలియజేస్తూ విద్యను అందిస్తున్నటువంటి ములకల చెరువు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కవిత,టెన్త్ వరల్డ్ స్ట్రెంతనింగ్ మరియు ఇంక్లైన్ బెంజ్ ప్రెస్ 2023 భారతదేశం తరుపున రెండు సిల్వర్ మెడల్స్ సాధించిన,అలాగే తెలంగాణ స్టేట్ పవర్ లిఫ్టింగ్ నందు రెండు గోల్డ్ మెడల్ సాధించిన మదనపల్లె మహిళా పోలీస్ నందినిలని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ వారి సేవలను స్ఫూర్తిదాయకంగా తీసుకొని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శాలువాతో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జ్ఞాపికలతో ఘనంగా సత్కరించుకున్నారు.ఎక్కడైతే స్త్రీని పూజిస్తారో వారికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తూ వారి యొక్క ప్రతిభను గుర్తిస్తారో అక్కడ దేవతలు కొలువు ఉంటారని,చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఎల్లప్పుడూ మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందన్,జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి,సంస్థ కోశాధికారి పీ.గిరిజమ్మాల్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ.కృష్ణ చరణ్,విశ్రాంత ఉపాధ్యాయులు ఎం.రామకృష్ణయ్య,ముత్తు ఇంగ్లీష్ మీడియం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు జనార్ధన,రెడ్డి ప్రసన్న,రెడ్డి శంకర్,అజయ్, గౌసియా బేగం,స్వాతి మరియు బోధనేతర సిబ్బంది పిల్లలు వృద్దులు పాల్గొన్నారు.

## వినయ్ ఫిజియోథెరపీ లైఫ్ నూతన క్లినిక్ ప్రారంభం



ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని మైదుకూరు రోడ్డు డాక్టర్ ప్రమీల రంగా రెడ్డి హాస్పిటల్ లో వినయ్ ఫిజియో లైఫ్ పేరుతో నూతన ఫిజియోథెరపీ సెంటర్ ను ఎమ్మెల్యే శివప్రసాద్ రెడ్డి గురువారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపిస్టు వినయ్ మాట్లాడుతూ పట్టణం లో అవసరమైన ప్రతి ఒక్కరికి ఫిజియోథెరపీ సేవలు అందుబాటులో ఉండేలా, అధునాతనమైన పరికరాలతో ఈ ఆసుపత్రిని ప్రారంభించామన్నారు. పెద్ద ఆపరేషన్లు జరిగిన తర్వాత రోగులు పూర్తిగా విశ్రాంతి తీసుకుంటారని, ఆ సమయంలో వారి కండరాలలో కదలిక ఉండకపోవడం వల్ల ఇబ్బందులను ఎదుర్కొంటారన్నారు. ఫిజియోథెరపీ సేవలతో కండరాలలో కదలి కలను తెచ్చి రోగిని మామూలు స్థితికి తీసుకురావచ్చు అన్నారు. ఎన్నో నగరాలలో అనేక ఆసుపత్రులలో అనుభవం పొంది పట్టణ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో తాను ఈ ఆసుపత్రిని ప్రారంభించినట్లు అందరికీ అందుబాటులో ఉండి సేవ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో వై సి పి 19 వార్డు ఇంచార్జ్ నీలాపురం చాంద్ బాషా, కింగ్ బాషా, ప్రముఖ డాక్టర్స్, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ రూఫ్ టాప్ ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలి




పొద్దుటూరు, మేజర్ న్యూస్: సోలార్ రూఫ్ టాప్ ప్రయోజ నాలను సద్విని యోగం చేసుకోవాలని అడ్వొకెట్, బిజేఎంఎం ట్రెజ రర్, డివిజనల్ రైల్వే బోర్డు మెంబర్, డిస్ట్రిక్ట్ లీగల్ అడ్వైజర్ సి. వి. జయలక్ష్మి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీరాములపేటలోని ఆమె నివాసంలో గురువారం అవోపా సభ్యులకు ఆయుష్మాన్ భారత్ కార్డుల నమోదు తో పాటు, సోలార్ రూఫ్ టాప్ స్కీం కు కూడా పోస్టాఫీసు వారి ఆధ్వర్యంలో నమోదు చేశారు. ఈ సోలార్ రూఫ్ టాప్ స్కీం ద్వారా సబ్సిడీతో పాటు, 300 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితంగా లభిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అవోపా సభ్యులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలలో భాగంగా గురువారం పులివెందుల పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం,నెహ్రూ యువ కేంద్రం మరియు స్నేహిత అమృత హస్తం సేవా సమితిల సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డా.బి.శ్రీనివాసులు అధ్యక్షతన ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉత్సాహం ఒక్కరోజుతో ఆగిపోకూడదు,ఉన్నంతలో మనం ఆనందంగా ఉండాలని చెబుతూ మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు.మహిళా న్యాయవాది శశిరేఖ మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం న్యాయ పోరాటం చేసిన వీరవనితల గురించి వివరించి,వారిని స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడుచు కోవాలని అన్నారు. మహిళా న్యాయవాది శివకాంతి మాట్లాడుతూ కుటుంబ బాధ్యతల్లో మహిళలది కీలకమైన పాత్ర ఎంతో ఉందని,ఎన్ని సమస్యలు ఎదురైనా సహనంతో ఓర్పుతో దేన్నైనా సాధించుకోవాలని అన్నారు. ఎన్.ఆర్.ఐ శివజ్యోతి మాటా ్లడుతూ అమెరికా వంటి ధనిక దేశాల్లో మహిళలకు ఉన్న హక్కులు, చట్టాలు గురించి వివరించారు.చదువుతో పాటు సంకల్పబలం ఉంటే ఏదైనా సాధించ వచ్చని అన్నారు.పిఆర్.ఒ.డా.సి.బాల నారాయణ మాట్లా డుతూ మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను మరియు గురువులను గౌరవించాలని అన్నారు .వైస్ ప్రిన్సిపల్ ఎల్.సుధీర మాట్లాడుతూ ప్రస్తుతం సెల్ ఫోన్ వాడడం పట్ల అవగాహన కల్గిఉండాలని,ఏది ఎంత అవ సరమో తెలుసుకొని ప్రవర్తించాలని అన్నారు.మహిళా సాధికారత విభాగపు సమన్వయకర్త డా.కె.విజయలక్ష్మి మాట్లాడుతూ స్త్రీ ని ప్రకృతితో పోల్చుతూ, స్త్రీ గొప్పదనాన్ని, విధులను వచన కవితలతో వినిపించారు. తదు పరి వివిధ పోటీలలో గెలిచిన విద్యార్థినులకు బహుమతులు అంద జేశారు. విద్యార్థి నులు వేసిన పోస్టర్ల ప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నది. అమృత సేవా సంస్థ అధ్యక్షుడు రాజు పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో డా.ఎస్.సుగుణమ్మ, డా.యు. శ్రీనీత, డా.పి.రాధిక, హేమవతి, రెడ్డెమ్మ, వాణి,లిఖిత,గంగిరెడ్డి,ఓబుల్ పతి, శ్రీనివాసులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినులుపాల్గొన్నారు.

# తుపాకి కాల్పుల కేసులో ముగ్గురు అరెస్ట్

## వేటగాళ్ల హస్తం ఉన్నట్లు తేల్చిన పోలీసులు..

## నిందితులను అరెస్ట్ వివరాలు వెల్లడించిన డిఎస్పీ ప్రసాద్ రెడ్డి, సీఐ శేఖర్‌లి....



మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :నాటు తుపాకీ కాల్పుల కేసులో ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించి మదనపల్లి డిఎస్పీ ప్రసాద్ రెడ్డి, తాలూకా సిఐ ఎన్ శేఖర్ గురువారం సాయంత్రం మీడియాకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లా, మదనపల్లి మండలంలోని మాలేపాడు పంచాయతీ ఆవులపల్లి అడవి శివారున వ్యవసాయ పనులు చేస్తున్న మహిళ పాపులమ్మను వేటగాళ్లు గత నెల 2న అడవి జంతువు అనుకొని వేటాడే క్రమంలో నాటు తుపాకీ పేల్చగా తూటా తగిలి ఆవుల పల్లికి చెందిన సిద్దప్ప భార్య పాపులమ్మ(45)తీవ్రంగా గాయపడిందన్నారు. కుటుంబీకులు గమనించి ఆమెను మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి తిరుపతి రుయాకు వెళ్లడంతో డాక్టర్లు వారికి వైద్యం అందించగా ప్రాణా పాయం తప్పి కోలుకుందని తెలిపారు. ఘటనపై యామ్స్ యాక్ట్ కేసు నమోదు చేసిన తాలుక పోలీసులు నిందితుల కోసం ఎస్ఐలు శేఖర్, రవికుమార్, ఏ ఎస్ఐ సుబ్రహ్మణ్యం, సిబ్బంది ప్రభాకర్లతో కూడిన ప్రత్యేక బృందం గాలింపు చర్యలు చేపట్టి , గురువారం బాధ్యులైన ఆవులపల్లెకు చెందిన శ్రీరాములు, శ్రీజవాసులు, నాగరాజు ముగ్గురిని మాలెపాడు క్రాస్ లో అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం వారి వద్ద నాటు తుపాకి సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి, విచారణ అనంతరం వారు నేరం అంగీక రించడంతో అరెస్టు చేశామని డిఎస్పీ సీఐ లు తెలిపారు.

# రక్తం లేకుంటే చికిత్స కష్టం అంటున్న వైద్యులు

## రక్తం ఇస్తామంటున్నా శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్



వల్లూరు మేజర్ న్యూస్: సేవ చేయాలను కున్నాం అన్ని విధాలుగా సహాయ పడతాం అని అంటున్న శ్రీ వెంకట లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి, వివరాల్లోకెళ్తే వైయస్సార్ కడప జిల్లా బి మటం మండల పరిధిలోని సోమిరెడ్డిపల్లి గ్రామ నివాసి 30 రోజులుగా ఆరోగ్యం బాగాలేక నరాల బల హీనతతో మంచానికి పరిమితమై తిరుపతి సిమ్స్ హాస్పిటల్లో వైద్యం అందు కుంటున్న ఆయనకు ప్లాస్మా సర్కిల్ చేయాలని వైద్యులు తెలిపారు, ఎక్కువగా ఆయన రక్తం ఎక్కించాలని లేకుంటే చికిత్స చేయలేమంటున్నా వైద్యులు, విషయం తెలుసుకున్న ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి , శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రక్తదానం చేస్తామని వారికి తెలిపారు, 7,8 తేదీలలో రక్తం అందించాలని వారు కోరగా, అరేంజ్ చేస్తామని తెలిపిన ట్రస్ట్ సభ్యులు, రక్తదానం మరొకరికి ప్రాణదానం, రక్తం ఇవ్వడం వలన కొత్తగా మళ్లీ మన బాడీలో రక్తం తయారయ్యి మనిషి ఆరోగ్యంగా ఉంటారన్నారు, మంచి హృదయం మానవత్వం కలిగిన వారు ఇంకా ఎవరైనా రక్తదానం చేసేందుకు ముందుకొచ్చే వారు ఉంటే మాకు తెలపండి అని తెలిపిన కూన ఈశ్వర్ రెడ్డి..

# వెన్నెల స్కూల్లో ముందస్తు శివరాత్రి వేడుకలు

## శివుడు పార్వతి వేషధారణలో విద్యార్థులు..



కమలాపురం మేజర్ న్యూస్: కమలాపురంలోని వెన్నెల యూపీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ముందస్తు శివరాత్రి వేడుకలను వైభవంగా నిర్వహించామని కరస్పాండ్ అప్పాజీ ప్రవీణ్ తెలిపారు, ఈ సందర్భంగా గురువారం వెన్నెల స్కూల్లో చిన్నారులు వేసిన శివుడు పార్వతి వేషధారణలు అందరిని ఆకట్టుకున్నాయి, అదేవిధంగా స్కూల్ ప్రిన్సిపాల్ ఏ మాధవి విద్యార్థిని విద్యార్థులకు మహాశివరాత్రి విశిష్టత గురించి తెలిపారు, ప్రతి ఒక్కరికి ముందస్తుగా మహా శివరాత్రి శుభాకాంక్షలు అని అన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయురాలు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# కన్నుల పండుగగా శివుని ఊరేగింపు



ములకలచెరువు, మేజర్ న్యూస్, మార్చి 7:తంబళ్లపల్లె సమీపంలోని మల్లయ్య కొండ గురువారం శివమాల భక్తుల శివనామస్మరణతో మారుమ్రోగింది. వేకువ జామున నుండి నియోజకవర్గంతో పాటు ఇతర జిల్లాలు, పక్క రాష్ట్రాల నుండి శివమాల భక్తులు ఇరుముడితో భక్తిశ్రద్ధలతో మల్లయ్య కొండకు చేరుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు సమర్పించి ఇరుముడి స్వామి వారికి సమర్పించారు. మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడి పెద్ద ఎత్తున పూజా కార్యక్రమం నిర్వహించారు. గుండ్లపల్లి పంచాయతీ దిగువపల్లి శివాలయం నుండి తరలివచ్చిన శివుని ఊరేగింపు తంబళ్లపల్లె మండల కేంద్రంలో మల్లయ్య దారుల నృత్య ప్రదర్శనలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించింది. అదేవిధంగా మల్లయ్య కొండ కింద శ్రీ మల్లికార్జున స్వామి అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం జరుగుతుందని చైర్మన్ బోర్డ్ రెడ్డి వారి కోట రమణారెడ్డి విలేకరులకు తెలిపారు.

# ఈ అబ్బాయి ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వగలరు - సిఐ యుగంధర్




బద్వేల్ మేజర్ న్యూస్ :ఈ అబ్బాయి ని వారి తల్లిదండ్రులు బాగా చదువు కోవాలి అని కొద్దిగా మందలిం చడంతో ఆ అబ్బాయి తీవ్ర ఆవేదనకు లోనై నేను చనిపోతున్నాను అన్న మెసేజ్ పంపాడు కనుక ఈ అబ్బాయి ఎవరికైనా ఎక్కడైనా కనబడిన యెడల దయచేసి ఈ క్రింద తెలియజేసిన నెంబర్లకు సమాచారం ఇవ్వగలరు అంతేకాక ఆ అబ్బాయిని మీయొక్క సమక్షంలోకి తీసుకోగలరు. వివరాలకు - బద్వేలు అర్బన్ సిఐ యుగంధర్, ఎస్ఐ సత్య నారాయణ గారికి సమాచారం ఇవ్వగలరు మొబైల్ నెంబర్ Badvel 9121100626. 9866313019. 9949861711

# 15 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరిక



మైదుకూరు మేజర్ న్యూస్: పుట్టా సుధాకర్ యాదవ్ గారి ప్రొద్దుటూరు కార్యాలయం నందు మైదుకూరు మండలం పప్పనపల్లి గ్రామపంచాయతీ ఓబులవారి పల్లె గ్రామానికి చెందిన పి సుధాకర్ రెడ్డి ఎం రామసుబ్బారెడ్డి, పి వెంకట సుబ్బారెడ్డి, పి ఈశ్వరయ్య ,పి బాలయ్య, పి పెద్ద వెంకటసుబ్బయ్య, పి బ్రహ్మయ్య, వి ప్రవీణ్, ఆర్ ఆనందరావు, వారి అనుచర వర్గం మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ గారి సమక్షంలో వైయస్సార్సీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగినది. ఈ కార్య క్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భీమయ్య పాల్గొ నడం జరిగింది. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో ఎన్‌ఎస్ఎస్ విద్యార్థుల పాత్ర అమోఘం

## - మిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ కితాబు



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె పట్టణం సమీపంలో గల మదన పల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) ఎన్.ఎస్. ఎస్ వారు స్పెషల్ క్యాంపును నిర్వ హించారు. ఈ కార్యక్రమం ముగింపులో భాగంగా ఈనెల 1వ తేదీ నుండి 7వ తేదీ గురువారం వరకు బి.కొత్తకోట మండలంలోని శీలంవారిపల్లిలో సమాజ సేవ కార్యక్రమాలు పూర్తి చేశారని కళాశాల ప్రిన్సిపాల్ డా. సియువరాజ్ అన్నారు. ఈ స్పెషల్ క్యాంపులో భాగంగా 50 మంది ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు శీలంవారి పల్లిలో పరిసరాల పరిశుభ్రత, స్కూల్ పరిసరాల శుభ్రత, ఆరోగ్య భద్రత అవగాహన సర్వే, అక్షరాస్యత సర్వే,మొక్కలు నాటడం,రోడ్డు మరమ్మతులు,డ్రైనేజీ పరిశుభ్రత, వర్షపు నీరు సంరక్షణ మరియు ఆధునిక వ్యవసాయ విధానాల అవగాహన మొదలగు కార్య క్రమాలు చేపట్టి అందరికి ఆదర్శప్రాయంగా నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలియజేశారు. కార్య క్రమంలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ను అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని చేయడానికి సహాయ పడిన గ్రామ సర్పంచి నాగిరెడ్డి, గ్రామపెద్దలు మరియు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యా ర్థులకు మరియు ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.రాజేషులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్లలు అభినందనలు తెలియజేశారు.

# మైలవరం మండలంలో భూపేష్ రెడ్డి సుడిగాలి పర్యటన

# 100 కుటుంబాలు టిడిపిలో చేరిక

జమ్మలమడుగు మేజర్ న్యూస్: నియోజవర్గ పరిధిలోని మైలవరం మండలంలో టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు గురువారం మైలవరం మండలం రామచంద్రాయ పల్లె, భోగాల కట్ట, బొగ్గులపల్లె గ్రామాలలో 100 కుటుంబాలకుకండువా కప్పి తెలుగుదేశం పార్టీ లోకి ఆహ్వానించారు జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే భూపేష్ సుబ రామిరెడ్డి పార్టీలో చేరిన వారు గోపాల్ యాదవ్ మాజీ సర్పంచ్, రాముడు, గుర్రన్న, మస్తాన్, వెంకట మోహన్, సుబ్బరాయుడు, గుర్రప్ప మాజీ సర్పంచ్, నాగేష్, గుర్రప్ప, రాజు, లచ్చన్న, శివ, చంద్ర, రాముడు, లక్ష్మీనారాయణ, శ్రీను, ముని, నాగేష్, మునిశేఖర్, కేశల్, గురు స్వామి, గురు శేఖర్, పెద్ద గురప్ప, చిన్న సుబ్బరాయుడు, పెద్ద సుబ్బరాయుడు, పగులు, రవి, బాల సుందరం, లక్ష్మమ్, సురేష్ వెంకటరమణ, దుబ్బరామిరెడ్డి, జయరాం రెడ్డి, వెంకటన్న, వెంకట శివుడు, పెద్ద వెంకటన్న, వినయ్, శ్రీకాంత్, మహేష్, సురేష్,శివ, మహేంద్ర, మహేష్,బాబు నాయక్, రాముడు నాయక్, వీరు నాయక్,గుర్రప్ప, గురు శేఖర్, బాలుడు, వెంకటస్వామి, భాస్కర్, వెంకటేష్, పెద్ద గురప్ప, రామాంజల్,తదితరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా భూమేష్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేయడానికి ప్రతి నాయకుడు ప్రతి కార్యకర్త కృషి చేయాలని తెలిపారు వైసీపీ పరిపాలనలో పూర్తిగా నష్టపోతున్న ప్రజలను చూసి ఓర్చుకోలేకనే రాజకీయాల్లోకి ప్రవేశించడం జరిగిందన్నారు తగిన గుణపాఠం



వైసీపీ ప్రభుత్వానికి చెప్పాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తానని పాత కొత్త కలయికను కలుపుకొని గ్రామాలను నియోజవర్గని అభివృద్ధి పథంలో నడిపిస్తానని రాష్ట్రం బాగుపడాలన్న నియోజకవర్గ అభివృద్ధి చెందాలన్న చంద్రబాబు నాయుడు గారి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం తప్పనిసరి అని రాబోయే ఎలక్షన్లలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాట్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, దేవగుడి యూత్,పాపిరెడ్డి, సూర్య పెద్దిరాజు, కొండయ్య యాదవ్, నావాబుపేట యూత్,తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# వినియోగదారులు హక్కులు




పులివెందుల మేజర్ న్యూస్: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో వినియోగదారులు హక్కులను గూర్చిన విషయాలు ప్రజలకు వివరించారు. ప్రిన్సిపల్ .డాక్టర్. బి .శ్రీనివాసులు , వినియోగ దారులు ప్రయోజనాలు హక్కులు ,బాధ్యతలు గురించి ప్రజ లందరిలో అవగాహన కల్పించాలని తెలియజేశారు. పి.వో డాక్టర్ .యు .శ్రీనిత ,మాట్లాడుతూ నిద్రలేచింది మొదలు పడుకునే వరకు ప్రతి ఒక్కరూ ప్రతినిత్యం ఏదో వస్తువులను కొనడం సేవలను వినియోగించుకోవడం చేస్తూ ఉంటారు అయితే కొన్ని వస్తువులలో నాణ్యత లోపం కానీ సేవలలో లోపం కాని వచ్చినప్పుడు వాటిని గుర్తించి సరి చేసే విధానాలను తెలిసి ఉండాలని వివరించారు. అనంతరం ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులకు వ్యాలీడిక్టరీ ఫంక్షన్ నిర్వహించి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు .ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ .ఎల్. సుధీర ,డాక్టర్. సి. బాలనారాయణ ,ఇతర అధ్యాపక బృందం పాలొ ్గన్నారు.

# పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణతే ధ్యేయంగా విద్యార్థులకు మోటివేషనల్ క్లాసెస్




సింహాద్రిపురం మేజర్ న్యూస్: పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణతే ధ్యేయంగా నేడు సింహాద్రిపురం మండలంలోనీ పాఠశాలలలో స్థానిక జేఎన్టీయూ లోని హెల్పింగ్ హాండ్స్ విద్యార్థులు చేపట్టిన కార్యక్రమాలు అద్భుతంగా జరిగాయి. రాబోయే పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణతే ధ్యేయంగా విద్యార్థులకు మోటివేషనల్ క్లాసెస్ మరియు మెమొరీ టెక్నిక్స్ పై అవగాహన కల్పించారు. పరీక్షల్లో మంచి మార్కులు రావడానికి ఎలా చదవాలి ప్లానింగ్, ప్రజెంటేషన్ స్కిల్స్ గురించి వివరించారు. పరీక్ష అంటే భయం పోగొట్టడానికి విద్యార్థులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. సింహాద్రిపురం ఎంఈఓ శ్రీ శారద కార్యక్రమంలో పాల్గొని టీంనీ అభినందించారు. జేఎన్టీయూలోని హెల్పింగ్ హాండ్స్ టీం కి ఈ విధంగా శిక్షణ ఇచ్చిన ఇన్చార్జ్ డాక్టర్ ఎం. సాంబయ్య నీ వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. సూర్యనారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్.రమణారెడ్డి అభినందించారు.

# ఇసుక తరలింపును అడ్డుకున్న గ్రామస్తులు

## అనుమతులు రద్దు చేయాలంటూ

## మండల రైతుల డిమాండ్



వీరబల్లి: మేజర్ న్యూస్:మా ప్రాంతంనుండి ఇసుక తరలించవద్దు అని గురువారం పుల్లగూర గండి మండవ్య నదిలో మండల రైతులు ప్రతిమా ఇన్ఫ్రా సిబ్బందిపై మండిపడ్డారు.జై బీమ్ భారత్ పార్టీ రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి విఆర్డీఎస్ సురేంద్రారెడ్డి అక్కడకు చేరుకుని అక్కడ సిబ్బందితో చర్చించి మా ప్రాంతం నుండి ఇసుక తరలిస్తే భూగర్భజలాలు అడుగింటిపోయి తీవ్ర నష్టం వాటిల్లే అవకాశాలు ఉండాయన్నారు.వాల్టా చట్టం ప్రకారం మా వీరబల్లి మండలంలో మాండవ్య నది నుండి తరలించడం సాధ్యమైన పని కాదని ప్రతిమా సంస్థ సిబ్బందికి సూచించారు.మండల నలుమూలల నుండి వందలాది మంది రైతులు అక్కడకు చేరుకోవడంతో ఎలాంటి గొడవలకు తావ్వికుండా ఎస్సై చంద్రమోహన్ తమ సిబ్బందితో అక్కడకు చేరుకుని సర్దుబాటు చేశారు.మండల తెలుగుదేశం బీసీ నాయకులు తుమ్మల రమేష్,అంజనేయుల రెడ్డి,ప్రసాద్ రాజు, లక్ష్మి రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, జయచంద్రరెడ్డి,వైసీపీ నాయకులు బాబు రెడ్డి, తారకేశ్వర్ రెడ్డి,లక్ష్మీ శేఖర్ రెడ్డి,రాంచెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ప్రణాళికతో ప్రొద్దుటూరు ను అభివృద్ధి చేస్తా...

### టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్ రెడ్డి



ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ : పట్టణాన్ని ఆనుకుని ఉన్న గోపవరం పంచాయతీలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారు. తెలుగుదేశం ప్రభుత్వం రాగానే నిర్దిష్ట ప్రణాళికతో పంచాయితీని అభివృద్ధి చేస్తానని బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం ఇంటింటి ప్రచారంలో భాగంగా టిడిపి ఇన్చార్జ్ జివి ప్రవీణ్ కుమార్ రెడ్డి ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేస్తూ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# ప్రేమానురాగాలతో సేవలందిస్తాం

## హోమ్ కేర్ సర్వీసెస్ ద్వారా మ్యాన్ పవర్ సర్వీసెస్ టీం సభ్యురాలు ప్రమీల..



కడప మేజర్ న్యూస్: వైయస్సార్ కడప జిల్లాలో అన్ని రకముల సేవలు అందించేందుకు హోమ్ కేర్ సర్వీసెస్ అందుబాటులో ఉందని ఆ టీం సభ్యురాలు ఎం ప్రమీల తెలిపారు, ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ప్రమీల మాట్లాడుతూ కడప జిల్లాలో హోమ్ కేర్ సర్వీసెస్ స్థాపించడం జరిగిందని మా సర్వీసెస్ లో వయోవృద్ధులకు సేవ చేయడం, ఏదైనా అనారోగ్యం పాలైనా పేషంట్లకు డాక్టర్ల సూచనల మేరకు వైద్య సేవలు అందించడం, అలాగే ఇంటి పనులు, వంట పనులు, బేబీ కేర్ పనులు, ఇలా దేనికైనా మ్యాన్ పవర్ ను హోమ్ కేర్ సర్వీసెస్ ద్వారా అందిస్తామని తెలిపారు, హోమ్ కేర్ సర్వీసెస్ అవసరమైన వాళ్లు బాలాజీ నగర్ లో ఉన్న మా ఆఫీస్ సంప్రదించగలరు, అలాగే ఈ ఫోన్ నెంబర్ 7019109692, 7036137403 ల ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు..

## కీటజాతీయక జనిత వ్యాధులపై నియంత్రణా కార్యక్రమం



బి.కోడూరు మేజర్ న్యూస్:గురువారం బి.కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే కార్యక్రమంలో భాగంగా జాతీయ కీటక జనిత వ్యాధులపై వైద్య సిబ్బందికి ఆశా కార్యకర్తలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న, టి.నరసింహా రెడ్డి మలేరియా సబ్ యూనిట్ అధికారి పోరుమామిళ్ల, అంటువ్యాధులు,వ్యక్తి గత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత,దోమలార్వా నియంత్రణ,డెంగు మలేరియా, చి కున్ గున్యా, ఫైలేరియా జబ్బులగురించి ప్రజలకు అవగాహన కల్పించాలని,ప్రజలు దోమల పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని, దోమ కాటునుండి రక్షించు కోవడం కోసం దోమ తెరలు వాడాలని ఇంటి పరిసరాలు పరిశుభ్రము గా పెట్టుకోవాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి ఆరోగ్య విద్యద్వారా తెలిపారు వైద్య సిబ్బంది, యమ్ యల్ హెచ్ పీ లు, ఏఎన్ఎంలు ఆశా కార్య కర్తలు ప్రతి శుక్రవారం, ఫ్రైడే డ్రై డే, కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి దోమ లార్వా పరీక్ష లు చేసి లార్వా వున్న తొట్లు, స్లంపులు, ఓవర్ హెడ్ నీటి ట్యాంకులు శుభ్రం చేసుకోని ఒక గంట తర్వాత నీళ్లు పట్టుకోమని ప్రజల కు చెప్పాలని నరసింహారెడ్డి కోరారు డ్రైనేజ్ లలో నీరు నిల్వ లేకుండా చూడమని చెప్పాలి దోమ లార్వా నియంత్రణకు అబేట్ ద్రావణం పిచికారీ చేయాలని తెలిపారు పరిసరాల పరిశుభ్ర తపట్ల ప్రజలను చైతన్య వంతులను చేయాలని ఆయన అన్నారు జ్వరం, తలనొప్పి వున్న వారికి రక్తపు పూతలు తీసి ల్యాబ్ కు ప్రతి బుధవారం,ప్రతి శనివారం పంపాలని తెలియ జేశారు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని వైద్య సిబ్బందిని, యమ్ యల్ హెచ్ పీ ని ఆశా కా ర్య కర్త లను నరసింహారెడ్డి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు డా"వినీత్ కుమార్ రాజు,డా" ఉదయకిరణ్, పీహెచ్ఎన్ , ఏ.బి.పుష్పాంజలి, హెల్త్ సూపర్వైజర్ జాన్ విలియం, విజయలక్ష్మి,ఎమ్మెల్యే హెచ్ పి ఎస్ ఏఎన్ఎం,నాగేశ్వరరావు, రామతీర్థం,హెల్త్ అసిస్టెంట్ వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలుపాల్గొన్నారు

# వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ : స్థానిక పట్టణం లోని రామేశ్వరంలోని ప్రాంతంలో గురువారం వాటర్ ట్యాంకు నిర్మాణానికి జరిగిన భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణాన్ని పట్టిపీడిస్తున్న తాగునీరు,పారిశుద్ధ్యం సమస్యలను పారద్రోల్లడానికి వైకాపా ప్రభుత్వ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగా పట్టణంలో తాగునీటి సమస్య లేకుండా చేయడానికి గడచిన నాలుగు సంవత్సరాలలో మంచినీటిని శ్రీశైలం నుంచి గండికోట, మైలవరం ల మీదుగా ప్రొద్దుటూరు పట్టణానికి తీసుకువచ్చి ఇక్కడ శుద్ధి చేసిన మంచినీటిని పట్టణ ప్రజలకు 24 గంటలు అందిస్తున్నామన్నారు. అలాగే పట్టణంలో ఉన్న 13 వాటర్ ట్యాంకులతో పాటు మరో నాలుగు కొత్త వాటర్ ట్యాంకులు నిర్మించి భవిష్యత్తులో పట్టణంలో నీటి సమస్య అన్నదే లేకుండా చేస్తామన్నారు. పట్టణంలో పారిశుధ్యం అదుపు తప్పింది అన్నమాట వాస్తవమేనని దీనిని తాము ఒప్పుకుంటున్నామని, అయితే ఈ తప్పులో నాయకులతోపాటు అధికారులు, ప్రజల బాధ్యత కూడా ఉందన్నారు. పారిశుధ్య సమస్యను అధిగమించడానికి పట్టణంలోని రెండు ప్రధాన కాలువలతో పాటు అన్ని చిన్న కాలువలను పూర్తిగా ఆధునికరించే పనిని ప్రారంభించామన్నారు. రానున్న కాలంలో పట్టణంలో మంచి ప్రగతిని సాధించి దోమలను నివారిస్తామని ఆయన అన్నారు. డివిజనల్ ఇంజనీరు యశోద మాట్లాడుతూ స్థానిక పట్టణానికి సంబంధించి తాగునీటికి 113 కోట్ల రూపాయలు మరియు కాలువల ఆధునీకరణకు 163 కోట్ల రూపాయలకు సంబంధించి అనుమతులు మంజూరయ్యాయి అన్నారు. పట్టణంలో నాలుగు



వాటర్ ట్యాంకులు ప్రస్తుతం ఉన్న 13 ట్యాంకులకు అనుసంధానంగా నిర్మించి వీటికి కొత్త పైపులైను ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే కాలువలు ఆధునికరణలో భాగంగా పట్టణంలో రెండు ప్రధాన కాలువైన కొత్తపల్లి ఛానల్, మడూరు ఛానల్ ను దాదాపు 6 కిలోమీటర్ల మేర పూర్తిగా ఆధునికరిస్తామన్నారు. అలాగే దాదాపు 70 కిలోమీటర్ల మేర పట్టణంలోని అన్ని చిన్న కాలువలను ఆధునికరించి పట్టణ శివారులలో వేస్ట్ వాటర్ సేవేజ్ ట్రీట్మెంట్ ప్లాంటును నిర్మిస్తామన్నారు. ఈ పనులన్నింటినీ రాబోయే తొమ్మిది నెలల కాలంలో పూర్తి చేస్తామని ఆవిడ తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, మునిసిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ కాజా, డివిజనల్ ఇంజనీరు యశోద, వైకాపా నాయకులు కాకర్ల నాగశేషారెడ్డి, మునిసిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో గర్భిణీ మహిళలకు సామూహిక సీమంతాలు..

ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్

మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన భార్య మౌనిక రెడ్డి, అక్క హరిత రెడ్డిల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీకి చెందిన మహిళ నాయకురాలు దాదాపు 55 మంది గర్భిణీ మహిళలకు సీమంత మహోత్సవం నిర్వహించారు. గురువారం స్థానిక పద్మశాలీయ కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో మౌనిక రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు తాము ఈ సీమంత మహోత్సవాన్ని జరుపుతున్నామన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఇలాగే మహిళలకు శ్రీమంతాలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో మహిళలను గౌరవించే పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. మహాశక్తి, తల్లికి వందనం లాంటి పథకాల ద్వారా రానున్న కాలంలో మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్నదే చంద్రబాబు నాయుడు ధ్యేయంగా పెట్టుకున్నారన్నారు. మహిళా దినోత్సవాన్ని పరిష్కరించుకొని మహిళలకు శ్రీమంతాలు చేయడం తమకు చాలా ఆనందంగా ఉందన్నారు. అలాగే డ్వాక్రా గ్రూపుల ద్వారా మహిళలను ఆదుకున్న పార్టీ, పసుపు- కుంకుమల ద్వారా వారి జీవితానికి ఆర్థిక భరోసానిచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ నే అన్నారు. హరిత రెడ్డి మాట్లాడుతూ ఆడపిల్లలకు రానున్న



ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రతినెల 1500 రూపాయలు ఇవ్వడంతో పాటు బడికి వెళ్లే పిల్లలు ఎంతమంది ఉన్నా ఒక్కొక్కరికి సంవత్సరానికి 15000 రూపాయలు వారి అకౌంట్లో జమ చేయడం జరుగుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందింది తెలుగుదేశం పార్టీ పాలనలోనే అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు కోటా శ్రీదేవి, పట్టణ మహిళా అధ్యక్షురాలు భోగాల లక్ష్మీనారాయణమ్మ, టిడిపి మహిళా నాయకురాల్లో సూలం లక్ష్మీదేవి, పిట్ట చౌడమ్మ, వల్ల లక్ష్మీదేవి, లక్ష్మీ లిఖిత, అమ్మని తదితరులు పాల్గొన్నారు.

## చర్చి నిర్మాణానికి సహాయం

### 100 బస్తాల సిమెంటు ఇచ్చిన సాయినాథ్ శర్మ



కమలాపురం మేజర్ న్యూస్: నియోజక వర్గ పరిధిలోని వీరపు నాయన పల్లి మండల పరిధిలోని ఎన్ పాలగిరిలో చర్చి నిర్మాణం కొరకు సహాయం అందించిన రాష్ట్ర టిడిపి మాజీ కార్యదర్శి డాక్టర్ కాశీభట్ల సత్య సాయి నాథ్ శర్మ, గురువారం సాయి నాథ్ శర్మ అనుచరుడు రాజ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ పాలగిరి లో నూతనంగా నిర్మిస్తున్న చర్చికి సహాయం చేయాలని చర్చి పాస్టర్, గ్రామ ప్రజలు అడగడంతో వెంటనే స్పందించి మానవత్వం మంచితనం సహాయగుణం కలిగిన సాయినాథ్ శర్మ 100 బస్తాల సిమెంటు ఇప్పించడం జరిగిందన్నారు, కమలాపురం నియోజకవర్గంలో కుల మత భేదం లేకుండా అన్ని విధాలుగా సహాయం చేస్తున్న సాయి అన్నకు కృతజ్ఞతలు అని తెలిపారు..

## మహిళలకు బ్యాంకు లోన్ ఇవ్వని ఏపీజీబీ మేనేజర్

కాశి నాయన మేజర్ న్యూస్ : శ్రీ అవధూత కాశి నాయన మండలం లో ఏపీజీబీ మేనేజర్ మహిళలకు బ్యాంకులో రుణాలు ఇవ్వలేదని కొన్ని సంఘాల మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. పొదుపు సంఘాల్లో మేము ప్రతినెల పొదుపు డబ్బులు కట్టుకుంటూ మరియు బ్యాంకులో ఇచ్చిన రుణాలను నెలవారిగా కంతులు కట్టుకుంటూ ఉన్నాము. గతంలో ఒక ఎస్ ఎస్ జి కి రెండు లక్షలు అమౌంట్ ఇవ్వగా దానికి 20 కంతులు కట్టాల్సి ఉండగా 24 నెలలు మహిళల దగ్గర డబ్బులు వసూలు చేస్తూ ఉన్నారు. ఇందులో మిగతా నాలుగు నెలల డబ్బులు ఎక్కడ పోయింది. ఎవరి దగ్గర ఉన్నది ఎవరు తీసుకుంటున్నారు అనేది తెలియాల్సిన అవసరం ఉంది. ఇందులో బ్యాంకులో పనిచేస్తున్న సిబ్బంది లక్షల రూపాయల్లో జీతం తీసుకుంటూ, కూలి పని చేసుకుంటూ జీవనోపాధిగా డ్వాక్రాలో కొంత అమౌంట్ తీసుకొని నెలకు కంతులు కడుతున్న వారికి, అర్హత ఉన్న డ్వాక్రా సంఘాల వారికి సమయానికి లోన్లు ఇవ్వడం లేదని మహిళా సంఘాల ఆరోపిస్తున్నారు. ఆకుల నారాయణ పల్లి లో వెంకటేశ్వర యస్హెచ్జీ. రంపాడు పంచాయతీలో రాధాస్వామి యస్హెచ్జీ.. వెంగమాంబ. యస్హెచ్జీ.. అష్టలక్ష్మి. యస్హెచ్జీ.. వరి కుంట్ల లూర్తు మాత. యస్హెచ్జీ.. కీర్తన యస్హెచ్జీ.. చెంచులక్ష్మి. యస్హెచ్జీ.. నరసాపురం దాదా పీర్ స్వామి యస్హెచ్జీ.. మౌలాలి స్వామి యస్హెచ్జీ.. శ్రీలత. యస్హెచ్జీ.. అగ్రకులాల వారికి బ్యాంకు లోన్లు మరి ఎస్సీ ఎస్టీ ముస్లిం మైనారిటీలకు ఈయన బ్యాంకులో లోన్లు ఇవ్వకుండా అడ్డుగా ఉన్నారని కొన్ని సంఘాల మహిళలు వాపోతున్నారు. తక్షణమే బ్యాంకులో మాకు లోన్ ఇవ్వాలని లేని పక్షంలో కడప ఆర్ఎం గారి దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల లీడర్లు, సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు సిద్దయ్య అంత్యక్రియలు



కాశి నాయన మేజర్ న్యూస్: కాశి నాయన మండలం లోని ఇటుకుళ్ళ పాడు కు చెందిన తంగేళ్ల సిద్ధయ్య ఉపాధ్యా యుడిగా పని చేస్తూ ఉన్నప్పటికీ గత కొంతకాలంగా గ్యాస్ట్రిక్ ట్రబుల్ సమస్య తో ఇబ్బంది పడు తున్నారు అనుకోకుండా ఆరోగ్య స్థితి సరిగా లేదనీ చెప్పేవారు ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ మృతి చెందిన విషయం అందరికీ తెలిసి బందువులు స్నేహితులు పలువురు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు కడప జిల్లా యస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ హనుమంతు వెంకట సుబ్బయ్య, బ్రహ్మంగారి మఠం విచారణ గురువు రేవ!! ఫాదర్ పసువుల శ్యామ్, రెవ!! బద్వేల్ ఫాదర్, యల్. ఆరోగ్య రాజు. ,ఫాదర్ విజయ రావు ఆముగంపల్లె. ఫాధర్ దేవరాజు ఉపాధ్యాయులు, బందువులు,స్నేహితులు, ఎమ్మార్పీ ఎస్ నాయకులు మున్నెళ్ళి గురయ్యా ,దళిత వేదిక నియోజక వర్గ సలహాదారులు, మద్దూరి యేసయ్యా. జిల్లా దళిత నాయకులు వద్దే పోగు యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం..



రైల్వే కోడూరు (మేజర్ న్యూస్). రైల్వే కోడూరు గిరిజమ్మ వీధిలోని గ్లోబల్ స్కిల్ ట్రైనింగ్ సెంటర్ స్కిల్ హబ్ నందు టైలరింగ్, మగ్గం వర్క్ శిక్షణ పొందుతున్న మహిళలు ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ముందస్తు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ కె. పార్థసారధి మాట్లా డుతూ గత 15 సంవత్సరాలుగా 2000 మందికి పైగా మహిళలకు టైలరింగ్ నందు ఉచిత శిక్షణ ఇచ్చామని, ఈ సంవత్సర కాలంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ స్కిల్ హబ్ ఆధ్వర్యంలో 330 మంది మహిళలకు టైలరింగ్ శిక్షణ ఇచ్చి స్థానిక ఎం.పి పెద్దిరెడ్డి మిదున్ రెడ్డి, ఎం.ఎల్.ఏ. కొరముట్ల శ్రీనివాసులు స్థానిక నాయకుల సహ కారంతో ఏ.పి.ఎం.డి. సి.ఫౌండేషన్ ద్వారా 330 కుట్టు మెషీన్లు ఉచితంగా పంపిణీ చెయ్యడం సంతోషదాయకమన్నారు. ఎంతోమంది మహిళల ఆర్థికాభి వృద్ధికి ప్రోత్సాహం ఇస్తున్న ట్రస్ట్ చైర్మన్ కె.పార్థసారధి కి మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ట్రైనర్ పూర్ణిమ ని సత్కరించి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో టైలరింగ్ మగ్గం వర్క్ ట్రైనర్లు గంగాదేవి, పాలెంకోట పద్మావతి, మాస్టర్ ట్రైనర్ తనూజ, రాజేశ్వరి, భావన మహిళలు పాల్గొన్నారు..

# ముమ్మరంగా సాగిన వైసిపి ఎన్నికల ప్రచారం

## గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం



రాజుపాళెంమేజర్ న్యూస్: జరగబోయే శాసనసభ, పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సాయంత్రం రెండవ రోజు టంగుటూరు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారం కొనసాగింది ఈ ప్రచారంలో పాల్గొన్న ప్రొద్దుటూరు ఎమ్మెల్యే సోదరుడు రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి తనయుడు రాఘవేంద్ర రెడ్డికి యువ నాయకుడు ముడియం గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. పెద్ద ఎత్తున నాయకులు,కార్యకర్తలు, ప్రజలుఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ఎంపీ అభ్యర్థిగా వైఎస్ అవినాష్ రెడ్డి లను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఉప ఎంపీపీ నారాయణ రెడ్డి, సచివాలయం కన్వీనర్ వెలవలి శేఖర్ రెడ్డి, మండల వైసీపీ నాయకులు గోనా వెంకటసుబ్బారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ రాజారాం రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కానాల బలరామిరెడ్డి, వెంకటరెడ్డి జగదీష్ రెడ్డి, జ్ఞానానందం తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం - రితీష్ రెడ్డి



అట్లూరు, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజలందరూ కలిసి ఈ వైసీపీ ప్రభుత్వం చేస్తున్నటువంటి అరాచక పాలనకు, భూకబ్జాలు, అణగారిన వర్గాలపై దాడులు చేస్తూ ఇష్టారాజ్యంగా ప్రజలపై అనేక విధాలుగా అధిక పన్నులు వేస్తూ అభివృద్ధి లేని రాష్ట్రంగా తయారైందని రాష్ట్రంలో నకిలి మద్యంతో కూలి నాలి చేసుకునే ప్రజలతో చలగాట మాడుతున్నారని కనుక ఈ సైకో ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాలని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అఖండమైన మెజార్టీతో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని , అలాగే బద్వేల్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి బొజ్జ రోసన్న ను అఖండమైన మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు స్వాగతం పలుకుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో వారి వెంట నాగం సుబ్బారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి ఋషికేశవ, బొవిళ్ళ నరసింహారెడ్డి, బోవిల్లజై కృష్ణారెడ్డి, కొల్లు వెంకటసుబ్బారెడ్డి, ఉపతిసుబ్బారెడ్డి, పొత్త పినరసింహ, కాసల టైలర్ ఐవారయ్య, గంగిరెడ్డి, చెండువాయి రాము, ఈశ్వరయ్య, యేసు, రామదాసు, మల్లెం కొండయ్య , గాండ్లపల్లి యూత్ లీడర్ బాలకృష్ణ, జగదీశ్వర్ రెడ్డి, ఏవొ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మొల్ల నడయాడిన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం ఎమ్మెల్యే డాక్టర్ సుధ



గోపవరం మేజర్ న్యూస్: రామాయణ తొలితెలుగు మహాకవయిత్రి మొల్లమాంబ నడయాడిన ప్రాంతాన్ని సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తామని బద్వేలు శాసనసభ్యురాలు డాక్టర్ సుధ, మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి తెలిపారు. కవయిత్రి మొల్ల సప్త శతాబ్ది వుత్సవాలలో భాగంగా తొలి రోజు గురువారం మండల కేంద్రంలోని మొల్ల మందిరం వద్ద మొల్ల సాహితీ పీఠం ఆధ్వర్యంలో వుత్సవాలు ప్రారంభ మయ్యాయి.ఈఉత్సవాలకు ముఖ్య అతిధులుగా హాజరైన ఎమ్మెల్యే డా"సుధ, బద్వేలు మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి లు మొల్ల విగ్రహానికి ఘనంగా నివాళుర్పించారు.అనంతరం వారు మాట్లాడుతు మహా కవయిత్రి మొల్ల సర్వతో ముఖాభివృద్ధికి పాటు పడతామన్నారు.తెలుగువారు గర్వించదగ్గ మొల్ల జన్మస్థలి గోపవరం మండల వెనుకబాటుతనాన్ని, ఏపి మొల్లహరిత రెస్టారెంట్ పరిస్థితులను ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చి అన్ని విధాల ముందుకు తీసుకెళ్తామని వారు హామీ ఇచ్చారు. మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంత రావు, ఆ మహాకవయిత్రి మానస పుత్రులుగా జన్మించి, అనిర్వచనీయ మైన ఆమె సేవలతో పునీతులు అవుతున్నారన్నారు .ఈ కార్యక్రమంలో మొల్లసాహితీ పీఠం ప్రధాన కార్యదర్శి జీవీ మనోజ్ కుమార్, కోశాధికారి గుమ్మల్ల శ్రీనివాసులు, ప్రముఖ రంగస్థల నటులు ఎస్ నాగముని మధుబాబు, సంగీతావధాని యలమర్తి మధుసూధన, రవాణా శాఖ బద్వేలు అధికారి శేఖరరావు, బీసీ సంఘ నాయకులు గురుమూర్తి ,రామసుబ్బయ్య, అన్వర్ బాష ,కత్తి బ్రహ్మయ్య తదితరులు పాల్గొని ముళ్ళ సాహితీ పీఠం కృషిని అభినందించారు.

### ఎస్ నాగ ముని మధుబాబుకు మొల్లసాహితీ కళా పురస్కారం

కడపకు చెందిన ఎస్ నాగముని మధుబాబు శ్రీ వెంకటేశ్వర సాంస్కృతిక కళా మండలి స్థాపించి, 2000కు పైగా నాటక ప్రదర్శనలు ఇచ్చారు. వీరికి పదివేలు ఎమ్మెల్యే డా"సుధ,మునిసిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు, భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు,ప్రధాన కార్యదర్శి జీ.వి.మనోజ్ కుమార్ మొల్లమాంబ పేరుతో పురస్కారం ప్రదానం చేశారు.ఈ పురస్కారం క్రింద 5 వేల రూపాయల నగదు,మొల్ల జ్ఞాపిక,శాలువా,ప్రశంసా పత్రంతో ఘనంగా సత్కరించారు.

# వేముల మండలం లో దాదాపు 23కోట్ల అభివృద్ధి పనులను ప్రారంబించిన కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

## ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కి అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన మండల ప్రజలు



వేముల మండల అధ్యక్షులు చల్లా గంగాదేవి వెంకటనారాయణ,వేముల మండల పరిశీలకులు గ్రంధాలయ ఛైర్మెన్ లింగాల రామలింగారెడ్డి, లతో కలిసి దాదాపు 23 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంబించరు. ముందుగా వేముల మండలం లోని మబ్బు చింతల పల్లి లో 122.7 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం సముదాయం ను అలాగే జగనన్న కాలనీ ప్రారంభించి ఇంటి రిజిస్ట్రేషన్ పత్రలను అందించారు.అనంతరం సిద్దం రెడ్డి పల్లి కి చేరుకొని దాదాపు 9 లక్షల తో నిర్మించిన వాటర్ ప్లాంట్ ను ప్రారంబించారు. అనంతరం పెద్దజటురు గ్రామం లో దాదాపు కోటి రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం సముదాయం ను ప్రారంబించారు.అనంతరం అక్కడ నుంచి చాగలేరు గ్రామానికి చేరుకొని చాగలేరు గ్రామంలో దాదాపు కోటి రూపాయల తో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాల సముదాయాన్ని ప్రారంబించారు. అంతక ముందు ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి స్వీకరించారు.ముందుగా మండల ప్రజలు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కి డప్పు వాయిద్యాలు టపాకాయలు పెలుస్తూ ఘన స్వాగతం పలికారు. ముందు గా పెద్ద జూటురు వద్ద ఎంపీటీసీ గీతాంజలి,రామచంద్ర రెడ్డి,విజయ భాస్కర్ రెడ్డి,వెంకట రమి రెడ్డి దుస్యలువ పుల బుకే లతో సన్మానించి స్వాగతం పలికారు.అలాగే చాగ లేరు వద్ద మాజీ ఎంపీటీసీ చంద్ర శేకర్ రెడ్డి,ఎంపీటీసీ లక్ష్మీదేవి,అర్జున అధ్వర్యంలో దుస్యలువ పుల బుకే లతో సన్మానించి స్వాగతం పలికారు,నల్ల చెరువు పల్లి వద్ద కాంట్రాక్టర్ రామిరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి వారి తండ్రి గంగిరెడ్డి ఘనం గా దుస్యలువ పుల బుకే లతో సన్మానించి స్వాగతం పలికారు. కొండ్రెడ్డి పల్లి మాజీ సర్పంచ్ నారాయణ రెడ్డి ఎంపీ కి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ వేముల మండలం ను అన్ని విధాల అభివృద్ధి చేశాం అని రాబోయే కాలం లో ఇంకా పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తాం అన్నారు.రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేసి అగ్రగామిగా నిలపడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు, సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమం, అభివద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థతో ప్రజల వద్దకే పాలన తీసుకువచ్చి గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యాన్ని సాకారం చేశారన్నారు. గ్రామీణ వ్యవస్థకే వన్నె తెచ్చేలా తీర్చిదిద్దిన సచివాలయాల ద్వారా ప్రజలకు అన్ని రకాల సేవలు అందుతున్నాయన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. వీటి ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు, అమలు అవుతున్న పథకాలు ఇతర రాష్ట్రాలు కూడా అధ్యయనం చేస్తున్నాయన్నారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందించడంలో సచివాలయ వ్యవస్థ కీలకపాత్ర పోషిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఇందుకోసం ప్రభుత్వం వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తోందన్నారు. ప్రతి పేదవాడు ఉన్నత చదువులు చదవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేదరికంతో చదువు ఆగిపోకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం అన్ని రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలో సుపరిపాలన అందించి ప్రజల శ్రేయస్సు కోసం సీఎం జగన్ పాటు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో, మాజీ జడ్పీటీసీ రాజారెడ్డి,ఎంపీటీసీ రామచంద్ర రెడ్డి,మల్ రెడ్డి,విజయ భాస్కర్ రెడ్డి,ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్, తహశీల్దార్ వెంకటసుబ్బయ్య, ఆర్అండ్‌బీ ఈఈ సిద్ధారెడ్డి, డీఈ చంద్రశేఖర్‌రెడ్డి, ఏఈ గణేష్‌రెడ్డి, పీఆర్ డి ఈ రవిచంద్రారెడ్డి, ఏఈ అబ్దుల్లా, ట్రాన్స్‌కో ఏడీ శ్రీకాంత్, ఏఓ చెన్నారెడ్డి, హెచ్ ఓ రాఘవేంద్ర రెడ్డి,సీఐ గోవిందరెడ్డి, మండల ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, కోఆప్షన్ సభ్యులు మండీ మాపీరా, సొసైటీ అధ్యక్షులు గంగిరెడ్డి, యువ నాయకులు పవన్ విశ్వేశ్వర్ రెడ్డి,హర్ష వర్ధన్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,నిరంజన్ రెడ్డి,హరినాథ్ రెడ్డి,సర్పంచ్ లు సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సమస్యలు పరిష్కరించాలి

పెద్దమండ్యం, మేజర్ న్యూస్, మార్చి7: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు ను గిరిజన యువ నాయకుడు బుక్కే మనోహర్ నాయక్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సెల్ కార్యదర్శి గురువారం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం మంగళగిరి విజయవాడలో అచ్చం నాయుడును కలిసి శాలవాతో సన్మానించారు. అనంతరం తంబళ్ళపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న గిరిజన సమస్యల గురించి మరియు రాష్ట్రంలో గిరిజన సంక్షేమ 16 పథకాల వైసిపి ప్రభుత్వం రద్దు చేసిన విధానం, రాష్ట్రంలో ఎక్కడ చూసినా గిరిజను నాయకుల మీద గిరిజన మహిళల మీద గిరిజన ప్రజలు మీద జరుగుతున్నటువంటి దాడులు గురించి వివరించారు.

# మహాశివరాత్రి సందర్భంగా భక్తుల సందడే సందడి





బద్వేలు మేజర్ న్యూస్:కోరిన వరాలు ఇచ్చే భక్తజన బాంధవుడుగా భక్తుల చేత కీర్తింపబడుతున్న స్వామి శ్రీ మల్లెం కొండేశ్వరుడు బద్వేలు నుంచి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న గోపవరం మండలం ఓబులం గ్రామ సమీపంలో మల్లెం కొండలో రాయల వారి సోదరుడు అచ్యుతరాయులు 13వ శతాబ్దంలో ప్రతిష్టపడిన శ్రీ మల్లెం కొండేశ్వర ఆలయం భక్తులకు కొంగు బంగారంగా ఉందిమహాశివరాత్రి రోజున స్వామివారిని దర్శించుకునేందుకు వేలాదిమంది భక్తులు ఆలయానికి వస్తుంటారు శుక్రవారం మహాశివరాత్రి కావడంతో గురువారం నుండే భక్తుల రాకపోకలు మొదలయ్యాయి స్వామి వారిని దర్శించుకుంటే చేసిన పాపాలు పోయి కష్టాలు సమస్య పోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.మల్లెం కొండలో వెలసి ఉన్న ఈ స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం మహాశివరాత్రి రోజున జరుగుతాయి శుక్రవారం నుండి ఆదివారం వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయి కొన్ని వందల సంవత్సరాల చరిత్ర కలిగిన మల్లెం కొండే శ్వర స్వామి దర్శనం చేసుకోవడం భక్తులకు కష్టంతో కూడిన సుమారు ఏడు కిలోమీటర్ల పొడవునా నిటారుగా ఉన్న కొండను ఎక్కితే గాని స్వామివారి దర్శన భాగ్యం కలగదు మహాశివరాత్రి పర్వదినాల్లో మాత్రం ఎన్నో కష్టాలకు ఓర్చి స్వామివారిని దర్శించుకుని పూజలు చేయడం భక్తులకు ఆనవాయితీ శివరాత్రి పర్వ దినాల్లో తప్ప సాధారణ రోజుల్లో ఈ స్వామిని దర్శించుకోవడం కష్టం పూర్తి రక్షణతో వెళితే గాని స్వామి వద్దకు వెళ్లలేమంటే ఈ మార్గం ఎంత కష్టంగా ఉంటుందో ఊహించుకోవచ్చు శివరాత్రి రోజుల్లో భక్తులు శివనామ స్మరణ చేసుకుంటూ కొండను అధిరోహిస్తారు శివనామ స్మరణతో భక్తులకు అలసట అనేది కనిపించదు ఇక్కడ వెలసివున్న స్వామి కృప అని భక్తులు నమ్ముతారు స్వామివారు వెలిసి ఉన్న కొత్తదూరంలో మోక్షగుండం మరో రెండు కిలోమీటర్ల దూరంలో పసుపు తీర్థం రామతీర్థం అనే గుండాలు ఉన్నాయి రామతీర్థం నీటిలో స్థానం చేస్తే దీర్ఘాలిక జబ్బులు నయమవుతాయని భక్తుల నమ్మకం ఈ నీటిలో స్నానం చేసేందుకు భక్తులు పోటీ పడతారు అలాగే ఆ నీటిని భక్తులు ఇంటికి తెచ్చుకుంటారు అంతేగాక ఇక్కడ నోములు నోచుకుని మొక్కుబడి చెల్లిస్తారు శ్రీ మల్లెం కొండేశ్వర స్వామి క్షేత్రం ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతుంది. కొన్ని సంవత్సరాల క్రితం సూరేపల్లి గ్రామానికి చెందిన రాచపూడి వెంకటసుబ్బయ్య అనే వ్యక్తి ఆలయ అభివృద్ధి కోసం కొంతవరకు కృషి చేశారు రాజంపేట ఎంపీగా ఉన్న సాయి ప్రతాప్ అప్పట్లో ఇచ్చిన మూడు లక్షల రూపాయల నిధులతో కొండ దిగువ భాగం వరకు మెటల్ రోడ్డు నిర్మించారు ఇది జరిగి చాలా కాలం అయింది ఆర్టీసీ బస్సులు ఇతర ప్రవేట్ వాహనాలు కొండ దిగువ వరకు వెళ్తాయి అక్కడి నుంచి భక్తులు నడుచుకుంటూ కొండ ఎక్కాలి శివరాత్రి పర్వ దినాల్లో కడప జిల్లాకు చెందిన దాదాపు 40 వేల మంది భక్తులు స్వామి దర్శనం చేసుకుంటారు అలాగే నెల్లూరు జిల్లా చెందిన భక్తులు కూడా స్వామి దర్శనానికి రావడం ఆనవాయితీగా వస్తుంది ఆ జిల్లా నుండి కూడా భక్తులు వేల సంఖ్యలో వస్తుంటారు బద్వేలు ఆర్. టి.సి డిపో వారు కొండ దిగువ భాగం వరకు ప్రత్యేక బస్సులు మహాశివరాత్రి పర్వదినాలకు ప్రవేశపెట్టారు కాగా 7 8 9 తేదీల్లో గాజులపల్లి - గట్టుపల్లి సత్రంలో మూడు రోజులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు గట్టుపల్లి మల్లెం కొండారెడ్డి ( ఎన్నారై ) ప్రతి మహాశివరాత్రి రోజుల్లో ఈ కార్యక్రమం చేపడుతుంటారు మహాశివరాత్రి రోజున ఉదయం శివపార్వతుల కళ్యాణం జరుగుతుందని శ్రీమల్లెం కొండేశ్వర స్వామి సేవా కమిటీ నిర్వాకులు తెలిపారు స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఇలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తెలుసుకున్నట్లు తెలిపారు అలాగే మహాశివరాత్రి రోజున రాత్రి 9 గంటలకు స్వామివారి పెద్ద బావి దగ్గర నుండి శ్రీ మ? శ్రీ మల్లెం కొండ ఈశ్వర స్వామి దేవస్థానం వరకు ఉత్సవం వెంబడి సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని కమిటీ తెలిపింది

# మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి




జమ్మలమడుగు మేజర్ న్యూస్: మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ సుస్మితా, డాక్టర్ లక్ష్మీ ప్రసన్నలు సంయుక్తంగా పేర్కొన్నారు. గురువారం ప్రొద్దుటూరు సమీపంలోని గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాల నందు ప్రిన్సిపాల్ రామ సుబ్బమ్మ అధ్యక్షతన ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాల్లో తల్లిని పూజించే విశిష్టమైన లక్షణం కనిపిస్తుందన్నారు. అసమానత, అణచి వేత, దోపిడి వంటి వాటిని ఎదుర్కొన్నప్పుడే మహిళలు అన్ని రంగాలలో ముందు కు వెళ్తారన్నారు. కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ ప్రసంగించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు నాగూరు, రవీంద్రా రెడ్డి, కళాశాల కో - డైరెక్టర్ శైలూష, డిప్లొమా ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు, వివిధ విభాగ అది .పతులు, అధ్యాపక, అధ్యాపకేతర మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇళ్లపట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సుధ



బద్వేలు మేజర్ న్యూస్: సిఎం జగన్ ఇచ్చిన హామీలో భాగంగా పేదలకు మంజూరైన ఇళ్ళ పట్టాలను రిజిస్ట్రేషన్ చేసి వాటిని లబ్ధిదారులకు అందించడం శుభ పరిణామం అని బద్వేలు శాసనసభ్యురాలు డా" సుధ తెలిపారు.గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్ళ స్థలాల పట్టాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే సుధ అందచేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు పేదల సంక్షేమమే పరమావధి సిఎం జగన్ పాలన కొనసాగిస్తున్నారన్నారు. నాడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలలో భాగంగా ఇళ్ళ స్థలాల పట్టాలను రిజిస్ట్రేషన్ చేసి పంపిణీ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సగర కార్పొరేషన్ చైర్ పర్సన్ రమణమ్మ,కుడా చైర్మన్ గురుమోహన్, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి,సివిల్ సప్లై స్టేట్ డైరెక్టర్ సుందర్ రామిరెడ్డి,వైస్ చైర్మన్లు సాయికృష్ణ ,వై గోపాలస్వామి, వైసిపి మున్సిపల్ కౌన్సిలర్లు చెన్నయ్య, కృష్ణారెడ్డి, దుద్దుకూరు సత్యనారాయణ,వైసిపి నాయకులు ఈగ యద్దారెడ్డి, సరిటాల మౌలాలి,గానుగపెంట రమేష్ బాబు,టీ నాగేశ్వరరావు, లబ్ధిదారులు తదితరులు హాజరయ్యారు

# ప్రతి మహిళ సంకల్పంతో కూడిన విద్యతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

## న్యాయవాదులు శశిరేఖ, శివకాంతి




పులివెందుల మేజర్ న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలలో భాగంగా గురువారం పులివెందుల పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం, నెహ్రూ యువ కేంద్రం మరియు స్నేహిత అమృత హస్తం సేవా సమితి ల సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డా.బి.శ్రీనివాసులు అధ్యక్షతన ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహిళల ఉత్సాహం ఒక్కరోజుతో ఆగిపోకూడదు, ఉన్నంతలో మనం ఆనందంగా ఉండాలని చెబుతూ మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. మహిళా న్యాయవాది శశిరేఖ మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం న్యాయ పోరాటం చేసిన వీరవనితల గురించి వివరించి, వారిని స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడుచుకోవాలని అన్నారు. మహిళా న్యాయవాది శివకాంతి మాట్లాడుతూ కుటుంబ బాధ్యతల్లో మహిళలది కీలకమైన పాత్ర ఎంతో ఉందని, ఎన్ని సమస్యలు, ఒడిదుడుకులు ఎదురైనా సహనంతో ఓర్పుతో దేన్నైనా సాధించుకోవాలని అన్నారు. ఎన్.ఆర్.ఐ శివజ్యోతి మాట్లాడుతూ అమెరికా వంటి ధనిక దేశాల్లో మహిళలకు ఉన్న హక్కులు, చట్టాలు గురించి వివరించారు. చదువుతో పాటు సంకల్పబలం ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. పిఆర్.ఒ డా.సి.బాల నారాయణ గారు మాట్లాడుతూ మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను మరియు గురువులను గౌరవించాలని అన్నారు. వైస్ ప్రిన్సిపల్ ఎల్.సుధీర మాట్లాడుతూ ప్రస్తుతం సెల్ ఫోన్ వాడడం పట్ల అవగాహన కల్గిఉండాలని, ఏది ఎంత అవసరమో తెలుసుకొని ప్రవర్తించాలని అన్నారు. మహిళా సాధికారత విభాగపు సమన్వయకర్త డా.కె.విజయలక్ష్మి గారు మాట్లాడుతూ స్త్రీ ని ప్రకృతితో పోల్చుతూ,స్త్రీ గొప్పదనాన్ని, విధులను వచన కవితలతో వినిపించారు. తదుపరి ఉపన్యాసం మరియు వివిధ ఆటల పోటీలలో గెలిచిన మహిళా విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. విద్యార్థినులు వేసిన పోస్టర్ల ప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నది. స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్. సుగుణమ్మ, డా.యు. శ్రీనీత, డా.పి.రాధిక, హేమవతి, రెడ్డెమ్మ, వాణి, లిఖిత, గంగిరెడ్డి, ఓబులపతి, శ్రీనివాసులు,అధ్యాపకేతర సిబ్బంది, సేవాసమితి సభ్యులు రాఘవేంద్ర రెడ్డి, రామలక్ష్మణ్ రెడ్డి మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# జగనన్నను మరో సారి సిఎం గా గెలిపించుకొందాం

### మంచి జరిగితేనే ఓటు వెయ్యండి

### ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి కి ఆశిస్సులు అందిద్దాం

### వైసిపి ప్రభుత్వంలోనే మైనార్టీలకు మంచి జరిగింది

రాయచోటి,మేజర్ న్యూస్: దివంగత నేత వైఎస్సార్ బిడ్డ జగనన్నను మరో సారి సిఎం గా గెలిపించుకోవాలని అదే విదంగా రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ని మరో సారి ఎమ్మెల్యేగా ప్రజలు ఆసిర్వదించాలని కోరారు మున్సిపల్ చైర్మన్ షేక్ ఫయాజ్ బాష ,అన్నమయ్య జిల్లా వైసిపి విభాగం మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్.రాయచోటి మున్సిపల్ పరిధిలోని 29,30,31 వార్డుల నందు మునిసిపల్ చైర్మన్ ఫయాజ్ భాష, జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, కౌన్సిలర్లు ఆసిఫ్ అలీ ఖాన్, సయ్యద్ సాధాక్ అలీ రాయచోటి పట్టణ వైఎస్ఆర్సిపి శ్రేణులతో కలిసి గడికోట శ్రీకాంత్ రెడ్డి కి మద్దతుగా రేనడవ రోజు ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు .కోనేటి గడ్డ విధి తో పాటు పలు వీధుల్లో ప్రతి గడపగడపకు వెళ్లి రాయచోటి వైఎస్ఆర్సిపి అభ్యర్థి గడికోట శ్రీకాంత్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులు వివరిస్తూ వైఎస్ఆర్సిపి స్టిక్కర్ అంటిస్తూ ఓట్లు అభ్యర్థించడం జరిగింది. .ప్రతి ఒక్కటి కుడా ప్రజలకు మేలు చేసే విదంగా ఆలోచించే గొప్ప ఎమ్మెల్యే గా శ్రీకాంత్ రెడ్డి దొరకడం రాయచోటి ప్రజల అదృష్టం అన్నారు.మనకు మేలు చేసిన నాయకుల ఋణం రెండు ఓట్లతో తీర్చుకునే అవకాశం వచ్చిందని ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మన గడికోట శ్రీకాంత్ రెడ్డి ,ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి లను గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంజాద్ అలీ ఖాన్, వైయస్సార్ ఖదీర్, అజమాత్ తుల్లా ఖాన్, బేపారి జబిఉల్లా ఖాన్ , సున్నా,



మార్కెట్ స్కూల్ చైర్మన్ గౌస్, జాబీర్, సయ్యద్ సాద్, అమీన్, ఖలీల్, ఫైరోజ్ తదితరులు పాల్గొన్నారు

# సందిగ్ధ షార్ట్ ఫిలిం ను ప్రారంభించిన ఎస్సై అరుణ్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్: సందిగ్ధ షార్ట్ ఫిలిం గురువారం పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ అరుణ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ షార్ట్ ఫిలిం కు స్క్రీన్ ప్లే మంజునాథ్ రెడ్డి అందించగా, డైరెక్షన్ మునువర్ధన్, ప్రొడ్యూసర్ హరి, ముఖ్యపాత్రలో మన పులివెందులకు చెందిన క్యారెక్టర్ ఆర్టిస్ట్ మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పఠాన్, శ్రీనాథ్, రాఘవేంద్రారెడ్డి, హరి, కిట్టు, జయరాం రెడ్డి ,వామన సాయి, స్నేహిత మృత సేవ సమితి అధ్యక్షుడు రాజు, కృష్ణ,దేవ, అవినాష్, 999 ఇండియా నాని, అను, హరిత, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సమాజంలో ప్రజలకు మేలు జరిగే విధంగా ఇలాంటి లఘు చిత్రాలు తీయడం చాలా సంతోషంగా ఉందన్నారు. తొందరలో ఈ సందిగ్ధ షార్ట్ ఫిలిం రిలీజ్ కాబోతుందన్నారు.

# రక్తం ఇవ్వండి ప్రాణదాతలు కండి

### శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి



ఖాజీపేట మేజర్ న్యూస్ : రక్తదానం చేయండి ప్రణాళికండి సేవ చేయాలనుకున్నాం అన్ని విధాలుగా సహాయపడతామని అంటున్న శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి. ఈయన స్వస్థలం ఖాజీపేట మండలం బీచువారిపల్లే గ్రామం. వైయస్సార్ కడప జిల్లా బి. మఠం మండల పరిధిలోని సోమిరెడ్డిపల్లి గ్రామ నివాసి 30 రోజులుగా ఆరోగ్యం బాగాలేక నరాల బలహీనతతో మంచానికి పరిమితమై తిరుపతి సిమ్స్ హాస్పిటల్లో వైద్యం అందుకుంటున్న ఆయనకు ప్లాస్మా సర్కిల్ చేయాలని వైద్యులు తెలిపారు. ఎక్కువగా ఆయన రక్తం ఎక్కించాలని లేకుంటే చికిత్స చేయలేమంటున్నా వైద్యులు, విషయం తెలుసుకున్న ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి , శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రక్తదానం చేస్తామని వారికి తెలిపారు, 7,8 తేదీలలో రక్తం అందించాలని వారు కోరగా, అరేంజ్ చేస్తామని తెలిపిన ట్రస్ట్ సభ్యులు, రక్తదానం మరొకరికి ప్రాణదానం, రక్తం ఇవ్వడం వలన కొత్తగా మళ్లీ మన బాడీలో రక్తం తయారయ్యి మనిషి ఆరోగ్యంగా ఉంటారన్నారు, మంచి హృదయం మానవత్వం కలిగిన వారు ఇంకా ఎవరైనా రక్తదానం చేసేందుకు ముందుకొచ్చే వారు ఉంటే మాకు తెలపండి అని తెలిపిన కూన ఈశ్వర్ రెడ్డి,

# వైయస్సార్ చేయూత కార్యక్రమం

పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల మున్సిపాలిటీ' స్థానిక మున్సిపల్ ఆఫీస్ నందు గురువారం వైయస్సార్ చేయూత' కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి చేతుల మీదుగా మహిళా ఆర్ పి కి చెక్



ని అందచేయటమైనది, కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ వరప్రసాద్ సార్,రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి సార్,మున్సిపల్ వైస్ ఛైర్మెన్ హాఫీజుల్లా సార్, మున్సిపల్ కమీషనర్ రమణారెడ్డి మరియు %ఎశీ%-ఆప్షన్ మెంబెర్ చంద్రమౌళి , కౌన్సిలర్ లు మరియు మెప్మా ఆర్ పి లు, సిబ్బంది పాల్గొనటం జరిగినది.

# జగనన్న ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ లు త్వరితగతిన పూర్తి చేయాలి

## ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమం వంద శాతం జరగాలి

### జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్



రాయచోటి, మేజర్ న్యూస్: జిల్లాలోని అన్ని సచివాలయాల్లో జరుగుతున్న జగనన్న ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం వివిధ శాఖల కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లు, జేసిలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి వివిధ అంశాలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అందుకొని వివిధ అభివృద్ధి సూచికలలో రాష్ట్రం ప్రగతి పథంలో పయనించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 68 వేల మంది హౌసింగ్ లబ్ధిదారులు ఉన్నారని వీరందరికీ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ల కార్యక్రమాన్ని సంబదిత అధికారులు నిర్లక్ష్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఏ లేఔట్ లో ఎంతమంది లబ్ధిదారులు ఉన్నారు, వాళ్ళ ప్లాట్ నెంబర్ వివరాలు, లేఅవుట్, సర్వే నంబర్లను ఖచ్చితమైన మ్యాపింగ్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ల కార్యక్రమంలో ఎక్కడ కూడా పొరపాటు జరగకుండా చూడాలన్నారు. నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా జగనన్న హౌసింగ్ ఇల్ల నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇల్ల నిర్మాణాల్లో లబ్ధిదారులకు అధికారులు పూర్తిగా సహకరించాలన్నారు. జిల్లాలో పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తూ డా.వైఎస్సార్ ఆరోగ్య శ్రీ కింద రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం అందించే నూతన ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టడం జరిగిందని సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు ఆరోగ్యశ్రీపై మరింత అవగాహన కల్పిస్తూ కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ పూర్తి చేయాలన్నారు. ఆరోగ్యశ్రీ యాప్ ను ప్రతి ఒక్కరి సెల్ఫోన్లో డౌన్లోడ్ చేయించి రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. పేద ప్రజలు ఉచితంగా వైద్యం ఎలా చేయించుకోవాలి, ఎక్కడకు వెళ్లాలి, ఆరోగ్యశ్రీ సేవలు ఎలా పొందాలి, ఎవరిని అడగాలి అనే సందేహాలన్నింటికి వివరంగా ప్రతి ఇంటిలోనూ వివరించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

# పదవ తరగతి పరీక్షలు దగ్గరలో విద్యార్థులకు అందుబాటు లేని వార్డెన్లు

## అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలి..

### ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్..



కడప మేజర్ న్యూస్: ప్రభుత్వ హాస్టల్లో చదివే విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ కార్యాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ జెడి సరస్వతికు వినతిపత్రం అందిం చిన రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఎస్టి ఎస్సి బిసి హాస్టల్లో చదివే పదవ తరగతి విద్యార్థులపై హాస్టల్ వార్డెన్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, పదవ తరగతి పరీక్షలు దగ్గరికి వస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు సలహాలు సూచనలు అందించి వార్డెన్ వాళ్లకు మనోధైర్యం ఇవ్వాలి అని ఆయన తెలిపారు, ప్రతి హాస్టల్లో ట్యూటర్ల సహాయంతో స్టడీ అవర్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు చదువు చెప్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు, గతంలో హాస్టల్లో చదివే విద్యార్థులు పాస్ పర్సంటేజ్ తగ్గిందని ఈ సంవత్సరం విద్యార్థులందరూ పూర్తిస్థాయిలో పాస్ అయ్యే విధంగా చదువు చెప్పించే బాధ్యత వార్డెన్లు తీసుకోవాలని ఆయన కోరారు, అంతేకాకుండా ప్రతి వార్డెన్ విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా అధికారులు ఆదేశాలు జారీ చేయాలని ఆయన అన్నారు, లేకపోతే విద్యార్థులు ఫెయిల్ అయి చదువు దూరమయ్యే అవకాశాలు చాలా ఎక్కువ ఉన్నాయని అని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు నగర అధ్యక్షుడు హరిబాబు, కిరణ్, సందీప్, సాయి తదితరులు పాల్గొన్నారు..

# ఈనెల 10న డ్రామా జూనియర్స్ ఆడిషన్స్

కడప మేజర్ న్యూస్: ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు ఎల్లప్పుడూ ముందుండే జీ తెలుగు మరోసారి తన సక్సెస్ ఫుల్ షో డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్ తో మీ ముందుకు వచ్చేస్తోంది. తెలుగు రాష్ట్రాల్లోని పిల్లల్లోని నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే విజయవంతంగా 6 సీజన్లను పూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్ తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. అంతేకాదు ప్రతిభగల పిల్లలని ఆడిషన్స్ కు ఆహ్వానిస్తోంది. డ్రామా జూనియర్స్ సీజన్ 7 కోసం తెలుగు రాష్ట్రాల్లో నటనపై ఆసక్తిగల చిన్నారులకు అద్భుత అవకాశం అందిస్తోంది. 3 నుంచి 13 సంవత్సరాల వయస్సు గల పిల్లలు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు చక్కని అవకాశం అందిస్తోంది జీ తెలుగు. మీ పిల్లలకు నటనపై ఆసక్తి ఉంటే తప్పకుండా ప్రోత్సహించి వారి భవిష్యత్తుకు బాటలు వేయండి. విజయవంతంగా కొనసాగుతున్న జీ తెలుగు డ్రామా జూనియర్స్ తో పాటు చక్కగా పాటలు పాడి అలరించే పిల్లలకోసం ఆడిషన్స్ నిర్వహించనుంది. నటన, అద్భుతమైన డైలాగ్ డెలివరీ, మార్షల్ ఆర్ట్స్, మ్యాజిక్ లో ప్రవేశం ఉన్న పిల్లలకూ అద్భుత అవకాశం అందిస్తోంది. ఈ ఆడిషన్స్ మార్చి 10న ఆదివారం రోజు, మాంటిస్సోరీ సీనియర్ సెకండరీ స్కూల్, కలెక్టర్ ఆఫీస్ వెనుక, కర్నూల్ నందు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు ఆడిషన్లు నిర్వహించబడతాయి. ఏవైనా సందేహాలు ఉంటే 9100054301 నెంబర్ కు కాల్ చేయవచ్చని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.

# దివ్యాంగులకు 220 పరికరాల పంపిణీ

## -మేడ చొరవతో పంపిణీ చేసిన అధికారులు-అన్నా అంటే పలికే దైవం మేడ



రాజంపేట మేజర్ న్యూస్ గురువారం పట్టణంలోని మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అధికారులు దివ్యాంగులకు 220 పరికరాలను అందజేశారు. ఈ పరికరాలను రాజంపేట ఎమ్మెల్యే మేడ వెంకట మల్లికార్జున రెడ్డి చేతుల మీదుగా అందజేయాల్సి ఉండగా కొన్ని అనివార్య కారణాలవల్ల ఎమ్మెల్యే రాకపోయినప్పటికీ దివ్యాంగులను నిరాశపరచరాదని అధికారులే అందజేశారు. వికలాంగులందరూ సంతోషంతో ఎమ్మెల్యే మేడ వెంకట మల్లికార్జున రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. గత సంవత్సరం ఇచ్చిన మాట ప్రకారం పరికరాలను ఏర్పాటు చేసిన ఘనత మేడ వెంకట మల్లికార్జున రెడ్డిదేనని మంచికి మారుపేరు మేడా అని అన్నా అని పిలిస్తే అందించే ఏకైక వ్యక్తి ఎమ్మెల్యే మేడా అని కొనియాడారు.దీంతో దివ్యాంగులు అందరూ కలిసి ఎమ్మెల్యే గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి కృతజ్ఞతలు తెలిపారు... నిజంగా ఇటువంటి సౌమ్యుడు ఆపద ఉంది అంటే వెంటనే స్పందించగలిగిన వ్యక్తి మన ఎమ్మెల్యే గారిని వికలాంగులు చాలా ఆనందంగా తెలియజేశారు.... అంతేకాకుండా ఆగస్టులో జరిగిన అర్జీలు ఇవ్వడానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి కూడా ఆయన భోజనాన్ని, తాగు నీటిని ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని గతంలో ఎప్పుడూ కూడా వికలాంగులకు ఇంత సేవ చేసిన గొప్ప వ్యక్తి లేదని ఇకముందు రాబోదని వికలాంగులు అందరూ ధన్యవాదాలు తెలిపారు.సమాజంలో ఉన్నత స్థాయిలో జీవించడానికి అంగవైకల్యం అడ్డు కారాదని వారికి మన చేతనైన సహాయం చేస్తే పట్టుదలతో ఏదైనా కూడా సాధిస్తారని ఎమ్మెల్యే అన్నారని,అందుకోసం ఈరోజు దివ్యాంగులందరికీ కూడా అవసరమైన 220 పరికరాలను ఏర్పాటు చేసి వారికి అందించడం జరిగిందని అధికారులు తెలియజేశారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార జోరు

**గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో తరలివచ్చిన జనం**

**టంగుటూరులో ఎమ్మెల్యే సోదరునికి ఘన స్వాగతం**



రాజుపాళెం, మేజర్‌న్యూస్: ఎన్నికల నోటిఫికేషన్ వెలువడక ముందే వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. ప్రచారానికి నాయకులు కార్యకర్తలు ప్రజలు కదిలి వస్తున్నారు. బుధవారం సాయంత్రం టంగుటూరు గ్రామంలో జరిగిన వైసీపీ ప్రచారంలో యువ నాయకుడు ముడియం గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో జనం కదిలి వచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ప్రొద్దుటూరు ఎమ్మెల్యే సోదరుడు రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి తనయుడు రాఘవేంద్ర రెడ్డికి వాయిద్యాలతో గౌతమ్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. పొద్దుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డిలను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంకా రాబోయే రోజుల్లో ప్రజలకు జగనన్న ద్వారా మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయిని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఇదే ఉత్సాహంతో వచ్చే ఎన్నికల్లో కార్యకర్తలు నాయకులు వైసీపీ పార్టీ గెలుపుకు పాటుపడాలని కోరారు. అలాగే గ్రామంలోని పురాతన సోమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా ముక్కర్ల నరసింహారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు ఈ ప్రచార కార్యక్రమంలో ఉప ఎంపీపీ నారాయణ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రాజారాం రెడ్డి, సచివాలయ కన్వీనర్ వెలవలి శేఖర్ రెడ్డి మండల వైసీపీ నాయకులు గోనా వెంకటసుబ్బారెడ్డి,భాస్కర్ రెడ్డి, కానాల బలరామిరెడ్డి, జగదీష్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, జ్ఞానానందం, చిన్న సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో మహిళల పాత్ర అమోఘం

**మదనపల్లి ఆర్టీఓ శివలింగయ్య కితాబు**



మదనపల్లె,మేజర్ న్యూస్: సమాజంలో మహిళల పాత్ర అమోఘమైందని మదనపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శివలింగయ్య కితాబునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఆర్టీఓ కార్యాలయం నందు వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకుల సహకారంతో మహిళలకు ఎల్ఎల్ఆర్ లను అందజేశారు.ఈ సందర్భంగా ఆర్టీఓ శివలింగయ్య మాట్లాడుతూ స్త్రీలను గౌరవించుకోవడం భారతదేశ సంస్కృతికి నిదర్శనమన్నారు.ప్రస్తుతం అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని,ఇది దేశ అభివృద్ధికి శుభసూచికమన్నారు.ఇంకా దేశంలో కొన్ని ప్రాంతాల్లో మహిళలపై లైంగిక వేధింపులు,అత్యాచారాలు,దాడులు జరుగుతుండడం దురదృష్టకరమన్నారు. మహిళలకు తన వంతు సహకారంగా టూ వీలర్,ఫోర్ వీలర్ డ్రైవింగులో నైపుణ్యం కలిగిన వారికి ఎల్ఎల్ఆర్ అందజేశామని,త్వరలోనే లైసెన్సులు మంజూరు చేస్తామన్నారు.అనంతరం ధాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ స్వాతి చక్రపాణి,వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మిలు మాట్లాడుతూ ఎంవిఐ శివలింగయ్య మహిళల పట్ల ఎంతో గౌరవం కలిగిన వ్యక్తి అని కొనియాడారు.ఆయన అర్హులైన మహిళలకు లైసెన్సులు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుతం మహిళలు ఆర్థిక స్వాలంబన, స్వయం సమృద్ధి,సాధికారత దిశగా అడుగులు వేయడం దేశ అభివృద్ధికి బాటలు వేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీవో కార్యాలయం సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలకు చెందిన మహిళలు పాల్గొన్నారు.

# రామాలయానికి రూ. 50వేలు విరాళం అందచేసిన నరేన్ రెడ్డి



చెన్నూరు మేజర్ న్యూస్: చెన్నూరు మండలంలోని శివాలపల్లి గ్రామ పంచాయతీలో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు మద్దతుగా నిర్వహిస్తున్న ప్రచారంలో భాగంగా గురువారం శివాలపల్లి గ్రామానికి విచ్చేసిన సికెదిన్నె జడ్పిటిసి, యువనాయకులు నరేన్‌రెడ్డికి గ్రామ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం హరిజనవాడలో నిర్వహిస్తున్న ప్రచారంలో గ్రామస్తులు ఆయనకు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయానికి ఆర్థిక సాయం అందించాలని కోరగా వెంటనే ఆలయ ప్రతిష్టకు యువ నాయకులు చింతకొమ్మదిన్నే జడ్పిటిసి నరేన్ రామంజుల రెడ్డి రూ.50 వేలు విరాళంగా అందజేశారు. రామాలయ గుడి ఆవరణలో ఆర్థిక సాయన్ని ఆయన వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో గ్రామ పెద్ద మనుషులుకు అందచేశారు.అనంతరం గ్రామ సమస్యల పై నాయకులతో మాట్లాడి ఆరా తీశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఆలయ ప్రతిష్టకు అడిగిన వెంటనే ఆర్థిక సహాయం చేయడంతో సంతోషం వ్యక్తం చేశారు. గొప్ప దైవకార్యానికి సహకరించిన నరేన్‌రెడ్డికీ సర్పంచ్, గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ చొరవతో సమస్య పరిష్కారం



పోరుమామిళ్ల, మేజర్ న్యూస్: పోరుమామిళ్ల పట్టణంలో ఈనెల 5వ తేదీన వైఎస్ ఆర్సిపి 17వ వార్డులో ఎన్నికల ప్రచారం చేస్తున్నప్పుడు ఆ వార్డు ప్రజలు ఒక కరెంట్ స్తంభము వీధి మధ్యలో ఉందని తెలిపారు. అందువలన ఆ వీధిలోకి త్రాగునీటి వాహనాలు కానీ, చెత్త బండ్లు గాని, ఇళ్ల నిర్మాణాల కోసము ఇసుక, మట్టి, ఇటుకలు వంటి సామాగ్రి తెచ్చుకొనుటకు చాలా ఇబ్బందికరంగా ఉందని ఆ వీధి ప్రజలు మండల ఉపాధ్యక్షులు సీఎం భాష దృష్టికి తెచ్చారు. ఆయన వెంటనే స్పందించి ఈ సమస్యను శాసనమండలి సభ్యులు డిసి గోవిందరెడ్డి దృష్టికి చేరవేగా ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించడం జరిగింది. ఎన్నో సంవత్సరాల నుండి ఉన్న సమస్యను పరిష్కార దిశగా కృషిచేసిన ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డిని ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

# శివ భక్తులకు ఘనంగా ఏర్పాట్లు



సిద్ధవటం, మేజర్‌న్యూస్: సిద్ధవటం గ్రామ శివారులో ఉన్న కవర్దీశ్వర కోనలో మహాశివరాత్రి సందర్భంగా శివ భక్తులకు రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు అతి కారి కృష్ణ ఆధ్వర్యంలో ప్రతి ఏటా జరిగే మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా వారి తల్లిదండ్రుల కారి వెంకటసుబ్బయ్య, ధర్మపత్ని రోశమ్మ జ్ఞాపకార్థం 6 వేల మందికి అన్న ప్రసాదాలు,శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు అతి కారి కృష్ణ మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు సేవా కార్యక్రమంలో నిత్య పూజ కోన కు వెళ్లే భక్తులకు మజ్జిగ వితరణ, శుక్ర, శని రోజుల్లో పంపిణీ కార్యక్రమం చేస్తున్నామని, కాపర్దీశ్వర కోనలో ప్రతి ఏటా జరిగే ఉత్సవంలో భాగంగా మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వచ్చిన భక్తులకు అన్నప్రసాదాలు, శివపార్వతుల కళ్యాణం, రాత్రి జాగరణ సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. వచ్చే సార్వత్రిక ఎలక్షన్లో జనసేన తెలుగుదేశం పార్టీ కూటమి శివపార్వతుల ఆశీర్వాదంతో అధికారంలోకి తప్పకుండా వస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పి.ఓబులయ్య, ఏ.చిన్న వెంకటయ్య,విజయ్,పసుపులేటి గంగయ్య, మైనార్టీ సోదరులు బాబి, జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధిలో మహిళ పాత్ర గొప్పది

**ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు**




వేంపల్లె, మేజర్‌న్యూస్: సమానత్వం, సాధికారత, సమాజాభివృద్ధిలో మహిళ పాత్ర ఎంతో గొప్పదని వైఎస్‌ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు పేర్కొన్నారు. గురువారం కళాశాల నందు ఎన్ఎస్ఎస్ విభాగం, ఉమెన్ ఎంపవర్మెంట్, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన భవిత దివ్యాంగుల కేంద్రం ఐఈఆర్టీ యశోద మాట్లాడుతూ సమాజ మార్పు, సమస్యలను పరిష్కరించడంలో మహిళల సేవలపై కొనియాడారు. మహిళల పునరుత్పత్తి హక్కులు, లైంగిక దోపిడీ తదితర సమస్యలను ఆకళింపుతో వాటి నివారణకు కృషి చేస్తూ సమాజ శ్రేయోభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలన్నారు. పాకిస్తాన్ దేశంలో బాలికల విద్యాభివృద్ధికి ఉన్న ఆటంకాలు ఎదుర్కొని అతిచిన్న వయసులో నోబెల్ బహుమతి పొందిన మలాల తరహా వృద్ధి చెందాలన్నారు. అలాగే వ్యాసరచన, వక్తృత్వం, రంగోలి పోటిల్లో ప్రతిభ చూపి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఓబుల్ రెడ్డి, ఉమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ కిరణ్మయి, డాక్టర్ మల్లేశ్వరమ్మ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాంతీయ పార్టీలు బిజెపికి బానిసలు

**- డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి**



వేంపల్లె మేజర్ న్యూస్: ప్రాంతీయ పార్టీలైన వైకాపా, టీడీపీ, జనసేనలు బిజెపికి బానిసలని కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం ఆయన స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిన బిజెపి నెంబర్ వన్ ద్రోహి అని ధ్వజమెత్తారు. విభజన చట్టంలోని అంశాలను అమలు చేయలేని బిజెపికి ప్రాంతీయ పార్టీలు ప్రాకులాడడం శోచనీయమన్నారు. అలాగే ప్రాంతీయ పార్టీలకు ప్రత్యేకహోదా ఇచ్చేశక్తి, తెచ్చేశక్తి, విభజన చట్టంలోని అంశాలు అమలు చేసే శక్తి లేదన్నారు. ప్రాంతీయ పార్టీలైన వైకాపా, టీడీపీ, జనసేన లలో ఏ ఒక్కరికీ ఓటు వేసిన బిజెపికి వేసినట్లేనని తులసిరెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి సభ్యుడు ధృవకుమార్ రెడ్డి, రామకృష్ణ, ఉత్తన్న, నరసింహరెడ్డి, బద్రీ, రాఘవయ్య, అమర్నాథరెడ్డి, సుబ్బరాయుడు, రవి, శివ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కెరీర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమం

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం సీనియర్ బోటనీ అధ్యాపకులు డాక్టర్ శ్రీధర్ మూర్తి, జంతుశాస్త్ర అధ్యాపకురాలు సబితల సంయుక్త ఆధ్వర్యంలో, ప్రిన్సిపల్ డాక్టర్ నరేష్ అధ్యక్షతన కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప ఆర్ట్స్ కళాశాల జంతుశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ వీర నాగేంద్ర కుమార్ హాజరై విధ్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ కెరీర్ గైడెన్స్ పై ఫైనల్ ఇయర్ విధ్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపల్ ప్రకాష్ రావు ,అధ్యాపకులు డాక్టర్ వెంకటరావు, నరసింహారెడ్డి, పీరయ్య, పర్వీన్, శ్రీను, మధుబాబు, మల్లిఖార్జున, యం. ఈశ్వరయ్య, రవిచంద్ర, నరసింహా రెడ్డి, విధ్యార్థులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష



పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధి లోని నగరిగుట్ట లోని ఆరోగ్య కేంద్రం నందు గురువారం సియోను పురం సచివాలయం ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష మలిదశ క్యాంపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ వర ప్రసాద్, సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించేందుకే ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఇంటి ఆరోగ్య సమస్యలు గుర్తించి పిహెచ్సి ద్వారా వైద్య సేవలు అందించడం జరు గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జె.సిఎస్. ఇన్‌చార్జి చంద్రమౌళి, కౌన్సిలర్ కోడిరమణ, సచివాలయం సిబ్బంది, డాక్టర్స్, స్టాఫ్ నర్స్ లు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి ముఖ్యమంత్రిగా వై.ఎస్ జగన్‌ను ఆశీర్వదించండి

### యువనేత నరేన్ రామాంజుల రెడ్డి

చెన్నూరు మేజర్‌న్యూస్: మరోసారి ముఖ్యమంత్రిగా వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే తనయుడు, సికె దీన్నె జడ్పిటిసి యువనా యకులు పి.నరేన్ రామాంజుల రెడ్డి శివాలపల్లి గ్రామ పంచాయతీ ప్రజలను కోరారు.గురువారం మండలంలోని శివాలపల్లి పంచాయతీలోని గ్రామాల్లో కమలాపురం శాసనసభ్యులు పి.రవీంద్రనాథ్ రెడ్డి,ఎంపీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా శివాలపల్లికి విచ్చేసిన నరేన్ రెడ్డికి స్థానిక నాయకులు బాణసంచా పేల్చి పూలమాలలు వేసి,డప్పు వాయి ద్యాలతో ఘన స్వాగతం పలికి సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన ఇంటిం టికి తిరిగి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి ఓటు వేయాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తిరిగి అమలు కావాలంటే వైఎస్ జగన్ అధికారంలోకి రావాలన్నారు.పేద ప్రజలకు న్యాయం జరగాలంటే జగన్మోహన్ రెడ్డి పాలనలోనే సాధ్యమవుతుందన్నారు.జగన్ సీయం అయితేనే కుల మతాలకు అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందుతు న్నాయని వివరించారు.మళ్లీ మనకు వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావాలంటే ఎమ్మెల్యేగా రవీంద్రనాథ్ రెడ్డిని గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమం లో వైసిపి ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్రప్రసాద్ రెడ్డి,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పిట్టు బాలయ్య యాదవ్,స్థానిక నాయకులు సుదర్శన్ రెడ్డి,రామసుబ్బారెడ్డి,



అర్‌ఎస్‌అర్ చిన్నా,అర్ సి కొండారెడ్డి, పుల్లయ్య యాదవ్, శివారెడ్డి,రమణయ్య, తిరుపాల్,చెవుల బుజ్జి,చిన్న ఓబయ్య, అయ్యవారు, బాలసుబ్బయ్య, వెంకటయ్య, సురేష్, రోశయ్య జయరాజు, బ్రాహ్మయ్య,మండల కన్వీనర్ జి.ఎన్ భాస్కర్ రెడ్డి,ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, అర్‌విఎస్ అర్, సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామ్ మూర్తి,వైసిపి నాయకులు పేడబల్లి గణేష్ రెడ్డి,ఇందిరెడ్డి శంకర్ రెడ్డి,ముదిరెడ్డి సుబ్బారెడ్డి,మధుసూదన్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి,నిత్య పూజయ్య,తుంగా చంద్రా యాదవ్,టి.ఎన్ చంద్రా రెడ్డి,రవీంద్ర రెడ్డి,వారిష్, హస్రత్, సత్యరాజు, నిరంజన్ రెడ్డి,వైసీపీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసేందుకు మేము సిద్ధం



పులివెందుల, మేజర్‌న్యూస్ : మున్సిపాలిటీ పరిధిలోని ప్రశాంతి నగర్, అంకాలమ్మ పేట సచివాలయం పరిధిలోని 80,81,82,83,84,87బూత్ కమిటీ కన్వీనర్లు, సభ్యులు కలసి మేము సిద్ధం -మా బూత్ సిద్ధం అని ము ఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డిని మరొక్కసారి ముఖ్యమంత్రిని చేసేందుకు మేము సిద్ధం అని బూత్ కన్వీనర్లు, సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వై. ఎస్. మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రాబోవు ఎన్నికలలో మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసేందుకు మనమంతా సిద్ధం కావాలి అని పిలుపునిస్తూ సిద్ధం మాబూతి సిద్ధం అని నినాదాన్ని పలికించా రు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వర ప్రసాద్, పట్టణ కన్వీనర్, డైరె క్టర్ గంగాధర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నారాయణ స్వామి, జె.సిఎస్. ఇన్‌చార్జి చంద్ర మౌళి, కౌన్సిలర్ కోడిరమణ, కో ఆప్షన్ చంద్రమౌళి, మధు, మురళి,సోఫాల వీర, సంపత్, శ్రీరంజన రెడ్డి, విజయ్, శేషయ్య గౌడ్, మోట రాజ, అరుణమ్మ, పార్వతమ్మ, సుబ్బరత్నమ్మ,బాషా, కేశవ, సురేంద్ర, వేణు , ఇలాహి బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జగనన్న పేదల పక్షపాతి

### ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు



పుల్లంపేట, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని, ప్రతి పేదవానికి సొంత ఇంటి కల నిజం చేసిన ఘనత వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికే చెందుతుందని రైల్వే కోడూరు ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు తెలియజేశారు. గురువారం పుల్లంపేట మండల ఎంపీడీవో కార్యాలయం నందు జరిగిన జగనన్న ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పట్టా ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మాటలు కాకుండా చేతలతో పేదలకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి ఆంధ్ర రాష్ట్రానికి దొరకడం అదృష్టమని, దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కొరారు. లబ్ధి పొందడమే కాదు మంచి చేసిన వారికి అండగా గెలిస్తే భవిష్యత్తులో పేదల కుటుంబాలలో మరింత చిరునవ్వు వస్తుంది ఆయన తెలియజేశారు. అనంతరం మహిళలకు రిజిస్ట్రేషన్ పట్టాల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో వైసీపీ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, ఎర్రబాపు మల్లికార్జున్ రెడ్డి, కుమార్ రెడ్డి, ఇతర నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## పేదింటి కల నిజం చేసిన సిఎం జగన్

### ఎంపిపి ఎస్.లక్ష్మిగాయిత్రీ



వేంపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని ప్రతి పేదింటి కలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిజం చేశారని వేంపల్లె ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీ పేర్కొన్నారు. గురువారం స్థానిక సచివాలయం-1లో జగనన్న కాలనీల్లోని ఇళ్ల స్థలాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవరత్నాల్లోని సంక్షేమ పథకమైన అర్హులందరికీ ఇళ్లు ద్వారా పేదవాడికి సిఎం జగన్ అండగా నిలిచారన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు అర్హతే ప్రామాణికంగా ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందినట్లు వివరించారు. టిడిపి పాలన కంటే వైఎస్సార్‌సీపీ పాలన భేషుగ్గా ఉందని..ఇది ప్రజల అభిప్రాయమన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సీపి విజయం తథ్యమని, మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మెరుగైన పాలన అందిస్తారన్నారు. సంక్షేమం ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపగా, అభివృద్ధి ద్వారా మండల స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు అనేక గ్రామాలు మెరుగుపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు కటిక చంద్ర, మణిగోపాల్ రెడ్డి, వార్డు సభ్యులు వెంకటేష్, బికారి, బాబయ్య, సచివాలయ కన్వీనర్ నసీమ్ బాషా, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతో దివ్యాంగులు ముందుకుసాగాలి: ప్రభుత్వ విప్ కొరముట్ల..

రైల్వే కోడూరు,మేజర్ న్యూస్ : దివ్యాంగుల సంక్షేమం కోసం జగనన్న ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, ఆత్మ విశ్వాసంతో దివ్యాంగులు ముందుకు సాగాలని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. గురువారం రైల్వే కోడూరు పట్టణ హెచ్‌ఎంఎం హైస్కూల్ నందు అర్హులైన దివ్యాంగులకు జిల్లా విభిన్న ప్రతిభావంతులు,వయో వృద్ధుల సహాయసంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా ట్రై సైకిల్స్, బ్యాటరీ త్రీ వీలర్స్, వీల్ చైర్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకొని ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తుందని, అర్హులందరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమాజంలో ఉన్నత స్థాయిలో జీవించుటకు అంగవైకల్యం అడ్డు కాదని పట్టుదలతో కృషి చేస్తే లక్ష్యాలను అధిరోహించవచ్చన్నారు.గతంలో కూడా ఎపీఎండిసి వారి సహకారంతో ట్రైసైకిల్స్, బ్యాటరీ త్రీ వీలర్స్, అర్హులైన వారికి ఇంటి స్థలాల పట్టాలు అందజేయడం జరిగిందన్నారు. మన పార్లమెంటు సభ్యులు పీవీ మిథున్ రెడ్డి గారు ఆలింకో సంస్థతో మాట్లాడి ఎంతమంది అర్హత ఉంటే అంతమందికి దివ్యాంగులకు పరికరాలు అందజేయాలని ప్రోత్సహించడంతో, అందుకు సి ఎస్ ఆర్ గ్రాంట్ జమ చేయడంతో గత ఏడాది ఆగస్టు మాసాన ప్రత్యేక శిబిరం నిర్వహించి ఈరోజు రైల్వే కోడూరు నియోజకవర్గంలో342 మంది విభిన్న



ప్రతిభావంతులకు రూ.50 లక్షల విలువ చేసే వివిధ రకాల పరికరాలను పంపిణీ చేయడం హర్షదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ధ్వజ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, జడ్పిటిసి రత్నమ్మ, సర్పంచ్ శివయ్య, ఉప సర్పంచ్ తోట శివ సాయి, పట్టణ కన్వీనర్ రమేష్, సూపర్డెంట్ శ్రీకాంత్,అనిల్, సుబ్బ నరసా రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## అగ్నిమాపక ప్రమాదాలపై అవగాహన అవసరం



సిద్ధవటం,మేజర్ న్యూస్ : సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ కడప - చెన్నై రహదారి, హెచ్పీసీఎల్ నందు గురువారం అగ్ని ప్రమాదాలు అరికట్టడానికి ఆసక్తికరంగా మాక్ డ్రిల్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రమాదవశాత్తు అగ్నిమాప ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ బి ఆర్ ఎఫ్,ఎన్ డి ఆర్ ఎఫ్, పలు దళాలు అగ్నిమాపక ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మాక్ డ్రిల్ నిర్వహించారు ప్రమాదంలో గాయపడ్డ వెంటనే ప్రధమ చికిత్స ఏ విధంగా తీసుకోవాలి, పలు విన్యాసాలతో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్పిసిఎల్ రీజినల్ మేనేజర్ నాగ సతీష్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ఎండి శర్మ రావు, జిల్లా పరిశ్రమల శాఖ డిప్యూటీ చీఫ్ కృష్ణమూర్తి, ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ మేనేజర్, ఎఫ్ ఎస్ డి ఎం ఎల్ అనురాధ, మాధవరం పిహెచ్ వైద్యాధికారి డాక్టర్ శివకుమార్, ప్రసాద్ రిమ్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామచంద్ర, ఏ ఎస్ ఐ బాబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు



పుల్లంపేట, మేజర్‌న్యూస్: మార్చి ఎనిమిదో తారీకు మహిళా దినోత్సవాన్ని పరిష్కరించుకుని పుల్లంపేట ఎంపీడీవో కార్యాలయం నందు ముందస్తుగా మహిళా దినోత్సవాన్ని పుల్లంపేట ఎంపీపీ ముద్దాబాబుల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మహిళలను ఘనంగా సన్మానించి వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, మనిషికి జన్మనివ్వడం మొదలుకొని ఒక వ్యక్తి ఎదుగుదలలో అడుగు అడుగున మహిళలు ఉంటారని, ప్రస్తుతం మహిళా శక్తిని ప్రపంచమంతా గుర్తిస్తుందని, మహిళల గొప్పతనం ఎలా ఉంటుందంటే భారతదేశాన్ని భరతమాతగా పిలుస్తున్నామంటే మహిళలకు దేశంలో ఉన్న విలువ ఏంటో అర్థం అవుతుందనీ, ఒక కుటుంబం, ఒక వ్యక్తి ఉన్నత స్థితికి ఎదగాలంటే తప్పనిసరిగా మహిళల పాత్ర ఎంతో కీలకమని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ అధికారులు, కార్యకర్తలు, మండల అధికారులు పాల్గొన్నారు.

## సుండుపల్లె హైస్కూల్లో ఘనంగా వీడ్కోలు సమావేశం



సుండుపల్లె మేజర్‌న్యూస్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టి. సుండుపల్లె నందు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశము ప్రధానోపాధ్యాయులు జయన్న అధ్యక్షతన ఏర్పాటు చేయడమైనది . జయన్న మాట్లాడుతూ త్వరలో పబ్లిక్ పరీక్షలు జరుగుతాయి కాబట్టి ప్రతి విద్యార్థి ఇష్టంతో కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి నీ తల్లిదండ్రులకు మన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు పూజా కార్యక్రమం నిర్వహించి తదుపరి సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు వీడ్కోలు సమావేశం చాలా చక్కగా జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దువ్వూరు సీమలో ఇరగంరెడ్డి పుస్తకావిష్కరణ



మైదుకూరు మేజర్‌న్యూస్ : పుస్తకావిష్కరణ సభ వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో డా. తవ్వా వెంకటయ్య రచించిన"దువ్వూరు సీమలో ఇరగంరెడ్డి (తిరుపాల రెడ్డి జీవిత, సామాజిక, రాజకీయ చరిత్ర) అనే పుస్తకాన్ని ఈనెల 8వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు దువ్వూరులో తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణమండపం లో ఆవిష్కరిస్తున్నట్లు వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. సభ ప్రారంభకులుగా ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, మైనారిటీ శాఖ మంత్రి ఎస్. బి అంజాద్ భాషా, ముఖ్యఅతిథిగా కడప పార్లమెంట్ సభ్యులు వై.యస్ అవినాష్ రెడ్డి , పుస్తక ఆవిష్కర్తగా మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామి రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రసిద్ధ అవధాని డా.నరాల రామారెడ్డి, కేంద్ర సాహి త్య అకాడమీ అవార్డు గ్రహీత డీ.కే చదువుల బాబు, వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం, గౌరవ అతిథులుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు కడప నగర మేయర్ కొత్త మద్దిసురేష్ బాబు, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథరెడ్డి, ఆత్మీయ అతిథులుగా శాసనమండలి సభ్యులు దేవసాని గోవింద్ రెడ్డి, ఆర్ . వి. రమేష్ యాదవ్ , పి.రామసుబ్బారెడ్డి , ఏ.పీ.ఎస్.ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జున రెడ్డి ,కమలాపురం శాసనసభ్యులు పాల్గొన్నారు.

## అందుబాటులో గ్రామ సచివాలయం



రాజుపాళెం, మేజర్‌న్యూస్: గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందుబాటులో పరిపాలన సౌలభ్యాన్ని జగనన్న తీసుకువచ్చారని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం అర్కటవేముల గ్రామపంచాయతిలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల కింద మంజూరు చేసిన రూ43.60 లక్షలతో ఈ భవనాన్ని నిర్మించారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల వెంబడి తిరగకుండా ఈ గ్రామ సచివాలయం ద్వారా మెరుగైన అన్ని రకాల సేవలు అందించడం జరుగుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం సచివాలయం గ్రామ వాలంటరివ్యవస్థను తీసుకురాలేదన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉప ఎంపీపీ నారాయణరెడ్డి, ఎంపిటిసి సభ్యుడు శివనాగిరెడ్డి, ఎంపీడీవో వెంకటరెడ్డి, సర్పంచ్ ఎత్తపు ప్రభావతి, స్థల దాత లక్కిరెడ్డి నారాయణరెడ్డి, మండల వైసిపి నాయకులు సిద్ధి రమణారెడ్డి, శ్రీనివాసులు,బలరామిరెడ్డి, శివ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో నిత్య కృషీవలుడు ఆర్.జే.వెంకటేష్

### మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా కితాబు



మదనపల్లె,మేజర్ న్యూస్ : టిడిపి గెలుపే లక్ష్యంగా పార్టీ బలోపేతానికి నిజాయితీగా సేవలు అందిస్తున్న నాయకుడు రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ అని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు.గురువారం స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ నందు ఆర్.జె.వెంకటేష్ జన్మదిన వేడుకలు నిరాడంబరంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే టిడిపి నాయకులు షాజహాన్ బాషా హాజరయ్యారు.ఇందులో భాగంగా ఆర్‌జే వెంకటేష్ అభిమానులు,టిడిపి నాయకులు,శ్రేయోభిలాషులు,వివిధ పార్టీలకు చెందిన ప్రముకులు పూలమాలలు వేసి శాలువలతో సన్మానించి,పుష్ప గుచ్చాలు అందించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన కేక్ ను ఆర్.జే వెంకటేష్ చేతుల మీదుగా కట్ చేయించి అందరికి పంచిపెట్టారు.ఈ సందర్బంగా మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ ఆర్.జె.వెంకటేష్ తెలుగుదేశం పార్టీకి నిస్వార్థంగా సేవలు అందిస్తూ,పార్టీ విజయం కోసం చేస్తున్న సేవలు ఎనలేనివని కొనియాడారు.రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలి ఆకాంక్షించారు.కలియుగ ఆరాధ్య దైవం శ్రీవారి ఆశీస్సులతో నిండునూరేళ్ళ ఆయురారోగ్యలతో,సుఖ సంతోషాలతో ఉండాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని,ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ తన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.తనపై అందరి అభిమానం ఇలాగే కొనసాగాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పఠాన్ ఖాదర్ ఖాన్,నవీన్ చౌదరి,దొరస్వామి నాయుడు,అన్వర్ బాషా,గండికోట గణేష్,మనిగే భాస్కర్ నాయుడు,గుత్తికొండ త్యాగ రాజు, విద్యాసాగర్, ముంబాయి దుర్గా,ఒంటికొండ వెంకటేష్,విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## హత్యరాల బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న పోతుగుంట



రాజంపేట మేజర్ న్యూస్ : రాజంపేట మండలంలోని హత్య రాలలో ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ కామాక్షి త్రేతేశ్వర స్వామి దేవస్థానం నందు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ఉభయదారుడు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు గురువారం ఉత్సవాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు పద్మనాభ శాస్త్రి, ఆలయ సిబ్బంది మర్యాదలతో, మేళ తాళాలతో స్వాగతం పలికారు.అనంతరం స్వామివారికి అమ్మవారికి అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ హత్యరాలలో స్వయంభుగా వెలసిన త్రేతేశ్వర స్వామి ఆనాడు పరుశురాముడే తండ్రి మాట జవదాటకూడదనే ఆజ్ఞతో తల్లిని చంపిన తర్వాత దేశంలోని అనేక ప్రాంతాల తిరిగిన హత్యాపాతకం పోక చివరగా మన హత్యరాలలోని బహుద నదిలో స్నానం చేశాక, హత్యా పాప విముక్తి కలిగిందని వారే ఇక్కడ స్వయంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే ఈ గుడిలో శ్రీకాళసర్ప భైరవుడి ఆలయం ఈ పుట్టపైనే గదాదర స్వామి ఆలయం విష్ణువు,శివుడు తో కలిసి ఉన్న గొప్ప ప్రదేశం అని దక్షిణ గయా,కాశీగా రెండు గొప్ప క్షేత్రాలుగా ఈ ప్రాంతం పిలవబడుతోందని ఇటువంటి ప్రదేశంలో స్నానమాచరించి స్వామి వారిని కోరికలు కోరితే వారి సమస్యలు తీరతాయని, కొన్ని వేల సంవత్సరాలగా ఇక్కడి వారి నమ్మకం అన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధిపై గత పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం వహించారని పోతుగుంట రమేష్ నాయుడు ఆరోపించారు. ఇది ఎంతో ప్రసిద్ధిగాంచిన ఆలయం దీనిని అభివృద్ధి చేసుకోవాలని, దీనితో పాటు మనకు అన్నమయ్య కోదండ రామాలయం ఈ మూడింటిని కలిపి టెంపుల్ కారిడారుగా చేసుకుంటే రాజంపేట ప్రాంత అభివృద్ధికి నిరుద్యోగులు కొంత భాగం ఉపాధికి ఎంతో దోహదపడుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, పట్టణ అధ్యక్షులు గోనవర్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు, పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ, ప్రముఖ చిత్రకారుడు చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



వల్లూరు, మేజర్ న్యూస్ : మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని మేము ఏమి చేయలేము మా వల్ల కాదు మాకు శక్తి లేదని భ్రమ పడకుండా అన్ని పనుల్లోనూ ముందుండాలని నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కే మణి కంఠ అన్నారు.గురువారం వల్లూరు మండలంలోని గంగాయపల్లె ఏపీ మోడల్స్ స్కూల్,జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర వారి ఆధ్వర్యంలో నారీశక్తి,ఫిట్నెస్,నారిశక్తి కబడ్డీ పోటీలను విద్యార్థినీలకు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము ఆడలేమని అనుకోకుండా పోటీలలో ప్రతిభ చూపించిన విద్యార్థినీలకు అభినందనలు తెలిపారు.ప్రతి ఒక్కరి జీవితంలో స్త్రీ కీలక పాత్ర పోషిస్తుందని అలాగే అన్ని రంగాలలో స్త్రీలు విజయం సాధించాలని చెప్పారు. దేశంలోని అన్ని రంగాలలో మహిళలు రాణిస్తున్నారు.విద్యార్థుల్లో క్రీడలు మానసిక ఉల్లాసాని కలిగిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ వై కే వాలంటీర్ వెంకటసుబ్బమ్మ, కాలేజి సిబ్బంది,బి. సుశీలమ్మ విద్యార్థులు పాల్గొన్నారు..

## అక్రమ మద్యం పట్టివేత

ప్రొద్దుటూరు అర్బన్, మేజర్ న్యూస్: భారీగా పాండిచ్చేరి మద్యం పట్టివేత స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో పోలీస్ స్టేషన్ ప్రొద్దుటూరు పరిధిలో కడప ఎఎస్‌పి, జి .వెంకట రాముడు, ఆదేశాలతో ప్రొద్దుటూరులో ఇతర రాష్ట్రాలకు సంబంధించిన మద్యం అమ్మకాలపై దాడులు నిర్వహించారు. గురువారం ప్రొద్దుటూరుకు చెందిన శ్రీనివాసరెడ్డి మరియు చంద్రమోహన్ అనే వ్యక్తులను వాసవి సర్కిల్ వద్ద అదుపు లోకి తీసుకొని వీరి నుంచి మొత్తం 74 ఫుల్ బాటిల్స్, పాండిచ్చేరి మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ తరలిచారు.. పట్టుబడిన మొత్తం మద్యం విలువ ఏపీలో 60,000 వరకు ఉంటుందన్నారు. వీరు పాండిచ్చేరి మద్యం తెచ్చి అధిక ధరలకు ప్రొద్దుటూరు, జమ్మలమడుగు తదితర ప్రాంతాలలో అమ్మేవారు. ప్రొద్దుటూరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా ఇతర రాష్ట్రాలకు సంబంధించిన మద్యాన్ని కలిగి ఉన్న, అమ్మిన, రవాణా చేసిన కొనుగోలు చేసిన చట్టపరమైన చర్యలు తీసుకొని వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఐచీశీఅవగ

# మహాశివరాత్రి వేడుకలకు ముస్తాబైన శ్రీమంజునాధ స్వామి ఆలయం



మదనపల్లె,మేజర్‌న్యూస్: పట్టణంలోని,సిటియం రోడ్డు బర్మా వీధి మలుపులో వెలసిన శ్రీమంజునాధ స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలకు ముస్తాబైందని,శుక్రవారం శివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతాయని ఆలయ చైర్మన్ ఎస్.డి.వి ప్రసాద్ పేర్కొన్నారు.గురువారం అయన విలేకరులలో మాట్లాడుతూ మహాశివ రాత్రి సందర్భంగా బ్రహ్మ సూత్రం కలిగిన మహా శివలింగానికి వేకువ జామునే రెండున్నర గంటలకు రుద్రాభిషేకం జరుగుతుందని వెల్లడించారు.అలాగే భక్తుల రాకను దృష్టిలో వుంచుకొని ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు.కావున శివ భక్తులు,స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి కృపాకటాక్షానికి పాత్రులు కావాలని కోరారు. అదే విదంగా రాత్రి ఆధ్యాత్మిక వాతావరణంలో భజన కార్యక్రమాలు కొనసాగుతాయని వివరించారు. 9వ తేదీ ఆలయం వద్ద భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం పెద్దఎత్తున జరుగుతుందని,కావున శివరాత్రి వేడుకల్లో స్వచ్ఛందంగా భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు చింతలపల్లి ప్రకాష్, మోహన మూర్తి, వెంకటేష్, సహాయకులు జె.నారాయణప్ప, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విజయభారతి హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు

### – ముఖ్యఅతిథిగా హాజరైన చల్లపల్లె నరసింహారెడ్డి




మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణం సొసైటీ కాలనీ నందు గల విజయభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ 32వ వార్షికోత్సవ వేడుకలు గురువారం పాఠశాల ఆవరణంలో అట్టహాసంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి,డాక్టర్ అజ్మతుల్లా ఖాన్ లు హాజరయ్యారు.వారిని పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.సేతు అపూర్వ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా చల్లపల్లె నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు.ప్రతి విద్యార్థి చక్కగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు.ఎన్ని సవాళ్లు ఎదురైనా విజయం వైపే అడుగులు వేయాలన్నారు.విద్యతోపాటు సామాజిక స్పృహ దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.సేతు మాట్లాడుతూ తమ పాఠశాల 32 ఏళ్ల ప్రయాణం దిగ్విజయంగా సాగి 33 వసంతంలోకి అడుగు పెట్టిందన్నారు.ప్రతి ఏడాది అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులు,అందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు,సహకరిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.2023లో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో తమ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం గర్వకారణమన్నారు.విద్యతోపాటు క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాల్లో తమ విద్యార్థులు జాతీయస్థాయి గుర్తింపు సాధించారన్నారు.భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాల సాధన దిశగా పనిచేస్తామన్నారు.ఇందులో భాగంగా విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అలాగే కరాటే విన్యాసాలు ప్రతిభకు అద్దం పట్టాయి.ఈ కార్యక్రమంలో నిశ్చిత,రెడ్డి రాణి,బేబీ,మస్తాన్ రమణ,దుర్గ,అనిత,కరాటే గ్రాండ్ మాస్టర్ ఏ.ఆర్.సురేష్ అధ్యాపకులు,బోధనేతర సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాష్ట్రభవిష్యత్తు కోసం టిడిపిని గెలిపించాలి

### మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె,మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని బర్తరఫ్ చేయాలని మదనపల్లె మాజీ ఎమ్మెల్యే మరియు టీడీపీ నాయకులు షాజహాన్ బాషా డిమాండ్ చేశారు.గురువారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ అప్పులు తప్ప అభివృద్ధి చేయని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను మార్చిన ముఖ్యమంత్రికి ఆ పదవిలో కొనసాగే అర్హత లేదన్నారు. ఐదు కోట్ల మంది ప్రజల రాజధాని కేంద్రం రాష్ట్ర సచివాలయాన్ని తాకట్టు పెట్టడం చాలా దుర్మార్గమన్నారు.అంతే కాకుండా రాష్ట్రంలో ఒక్కొక్కరి నెత్తిన రూ.రెండు కోట్ల అప్పులు చేసి ఈ రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రగా మార్చేశారని విమర్శించారు.కావున సిఎంను పదవి నుంచి బర్తరఫ్ చేసి,రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన తీసుకురావాలని టీడీపీ తరపున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.రానున్న ఎన్నికల్లో వైకాపాకి ఓటుతోనే గుణపాఠం చెప్పాలన్నారు.మదనపల్లి నియోజకవర్గంలో టిడిపి గెలిస్తే మదనపల్లి జిల్లాతోపాటు 100 అడుగులు,60 అడుగులు రోడ్ల అభివృద్ధితో పాటు ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం ఫ్లై ఓవర్లు నిర్మాణం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాదెళ్ల విద్యా సాగర్,బాలు స్వామి,నాగూర్ వలి,వైశ్యా బ్యాంకు రమణ, ముసలికుంట నాగయ్య,దుబ్బిగాళ్ల భాస్కర్,బీదం గురునాథ్ యాదవ్ (చిప్పిలి),ఇంతియాజ్, గౌతమ్ రెడ్డి,విజయమ్మ,నాదెళ్ల శివ,బాలమాలి శేఖర్,పూలకుంట్ల హరి,జీవి నాయుడు,హసీనా,రెడ్డి బూ తోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ అంకాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్‌గా తిరుమల శెట్టి నాగేంద్ర ప్రసాద్



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలో వెలసిన గ్రామ దేవత శ్రీ అంకాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ మళ్లీ రెండవసారి తిరుమల శెట్టి నాగేంద్ర ప్రసాద్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో గురువారం స్థానిక శ్రీ మిట్టమల్లేశ్వర స్వామి ఆలయంలో తిరుమల శెట్టి నాగేంద్ర ప్రసాద్ శ్రీ అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించారు. పాలక మండలిసభ్యులుగా సుజాత , నాగభూషణం, అంజలి, వరలక్ష్మి, సుశీలమ్మ, రాముడులు కూడా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ తిరుమల శెట్టి నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి మళ్లీ రెండవసారి ఆలయ చైర్మన్ గా నియమించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డిసార్ కి ,కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి సార్ కి, పులివెందుల వైసీపీ ఇంచార్జ్ వైయస్ భాస్కర్ రెడ్డి కి, పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి కి, తొండూరు మండలం వైసిపి ఇన్చార్జి వైఎస్ మధుసూదన్ రెడ్డికి, లింగాల, సింహాద్రిపురం మండలాల వైసీపీ ఇన్చార్జి వైయస్ అభిషేక్ రెడ్డి సార్ కి, ఓ ఎస్ డి అనీల్ కుమార్ రెడ్డి సార్ కి, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవి రెడ్డి శివ శంకర్ రెడ్డి అన్న కి మరియు వైఎస్ కుటుంబ సభ్యులందరికీ మరియు గ్రామ పెద్దలకి గ్రామ ప్రజలకి, అన్నీ రంగాల వారికి, అన్నీ డిపార్ట్మెంట్ ల వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. వారందరికీ పులివెందుల గ్రామ దేవత అయిన శ్రీ అంకాలమ్మ తల్లి ఆశీర్వాదం వుండాలని అమ్మవారినీ ప్రార్థిస్తున్నట్లు చైర్మన్ నాగేంద్ర ప్రసాద్ వెల్లడించారు. తనపై ఎంతో విశ్వాసంతో తిరిగి బాధ్యతలను అప్పగించి నందుకు భక్తులకు మరిన్ని మెరుగైన సేవలు అందిస్తానని పేర్కొన్నారు.

# ఉపాధి హామీ శిలాఫలకం ధ్వంసం



వీరబల్లి మేజర్ న్యూస్ : వీరబల్లి మండల కేంద్రంలోని తాటుకుంటపల్లి పంచాయతీలో ఎస్ డబ్ల్యు పి సి కేంద్రాలను నిర్మించిన విషయం పాఠకులకు విధితమే ఎస్ డబ్ల్యూ పిసిల పనితీరు పూర్తిగా నిలిచిపోయిన నట్లు సమాచారం కేఎస్ అగ్రహారం ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రం అయితే మందు బాబులకు నిలయంగా ఉందని అలాగే అక్కడ ఏర్పాటు చేసిన శిలాఫలకం పూర్తిగా ధ్వంసమైనట్లు తెలుస్తున్నది ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాన్ని నిర్మించడానికి అవసరమైన వ్యయాన్ని సూచిక బోర్డులో ఉపాధ్యాయుని అధికారులు తెలియజేయడం జరిగింది ప్రస్తుతం శిలాఫలకం రెండుభాగాలుగా విడిపోయి ప్రస్ఫుటంగా కనబడుతున్నది.సంబంధిత అధికా రులు ఎవరూ కూడా వీటిపై దృష్టి పెట్టకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.

## ఎస్ఆర్ఐటి కళాశాలలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




ప్రొద్దుటూరు, అర్బన్ మేజర్ : కొత్తపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న సాయి రాజేశ్వరి ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల నందు మార్చి 8 వ తేదిన మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారము కళాశాలలో వేడుకలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ పాండురంగన్ రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్సారైటీ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ అనురాధ, అడ్వకేట్ సి. వి. జయలక్ష్మి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మహిళలు కుటుంబాలకు పరిమితం కాకుండా నేటి సమాజములో అన్ని రంగాలలో ముందున్నారని, పురుషులతో సమానంగా నౌకాదళము, ఎయిర్ ఫోర్స్, మిలిటరీలనందు విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా మహిళా అధ్యాపకులకు నిర్వహియిన త్రోబాల్, మ్యూజికల్ చైర్, రన్నింగ్ ఫోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కళాశాల ఛైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్టాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, అకడమిక్ డీన్ శ్రీనివాసుల రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరెడ్డి, హెచ్ఓడిలు, అధ్యాపకులు తదితరులు, పాల్గొన్నారు.

## బి.ఏ.పావని జయంతిని పురస్కరించుకొని అన్నప్రసాద వితరణ



మదనపల్లె,మేజర్ న్యూస్ : తన కుమార్తె పావని 18వ జయంతిని పురస్కరించుకొని, ఆమె జ్ఞాపకార్థం అన్నప్రసాద వితరణ నిర్వహించినట్లు పావని చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బి.ఏ.రాజుస్వామి పేర్కొన్నారు. గురువారం బండమీద కాలనీ వద్ద కుటుంబ సభ్యులైన గౌతమ్ స్వామి,కార్తీక్ స్వామి, జానకమ్మ, రేవతిలతో కలిసి పావని జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా పావని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బి.ఏ.రాజు స్వామి మాట్లాడుతూ తన కుమార్తె పావని పరమవదించి 18 సంవత్సరాలు పూర్తయిందన్నారు.ఆమె మా మధ్య లేకపోయినప్పటికీ పావని జ్ఞాపకార్థం జయంతి,వర్ధంతి రోజున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.అంతేకాకుండా పావని చారిటబుల్ ట్రస్టును ఏర్పాటు చేసి సమాజ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం జరిగిందన్నారు. బండ కొట్టే వృత్తి తమ జీవనాధారమని,అందులో వచ్చే ఆదాయంలో కొంత సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నామన్నారు.నిస్వార్థమైన సమాజసేవతోనే ఆత్మసంతృప్తి లభిస్తుందని,పావని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ఆయన స్పష్టం చేశారు.

## వీధి వ్యాపారులకు గొడుగులు వితరణ

### లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి



మదనపల్లె,మేజర్ న్యూస్ : వేసవిని దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని వీధి వ్యాపారుకు ఎండ నుండి ఉపశమనం కోసం మదనపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా గొడుగులు పంపిణి చేయడం జరిగిందని మదనపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ప్రధాన మార్గాల్లో ఫుట్ పాత్ మరియు తోపుడు బండ్లపై వ్యాపారం చేసుకొనే వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈకార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు.వేసవిలో మండుతున్న ఎండల నుండి కొంత వరకైనా ఈ పెద్ద సైజ్ గొడుగులు వారికి నీడను అందిస్తాయని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మున్ముందు మరికొంత మందికి ఇలాంటి గొడుగులు అందజేస్తామన్నారు. లయన్స్ క్లబ్ సామాజిక బాధ్యతగా సేవా కార్య క్రమాలు నిర్వహించడంలో ఎల్లప్పుడు ప్రజల పక్షాన ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ భాస్కర్ నాయుడు,లయన్స్ ప్రతినిధి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ ఉత్పత్తి దుకాణం ప్రారంభం

వేంపల్లె మేజర్ న్యూస్: మహిళా రైతుల సహకార సంఘం ఆధ్వర్యంలో సేంద్రియ ఉత్పత్తులతో పండించిన పంటలను విక్రయించేందుకు దుకాణం ప్రారంభించినట్లు సుస్థిర వ్యవసాయ కేంద్రం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జీవి. రామాంజనేయులు తెలిపారు. గురువారం మండలంలోని ముసలరెడ్డిపల్లి గ్రామంలో సేంద్రియ దుకాణం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నాబార్డు సహకారంతో మెడికల్ క్యాంపు నిర్వహించగా.. అందులో ఎక్కువ మంది మహిళల్లో ఐరన్ లోపాన్ని గుర్తించామన్నారు. విషక్షణ రహితంగా ఉపయోగిస్తున్న రసాయనాల వల్ల ప్రస్తుతం మనుషుల్లో వస్తున్న పోషక లోపానికి కారణమవుతుందన్నారు. రైతులందరూ సంఘాలుగా ఏర్పడి సేంద్రియ ఎరువులతో పండించిన ఉత్పత్తులను గ్రామీణ ప్రాంతాల్లోనే విక్రయించేందుకు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సుస్థిర వ్యవసాయ కేంద్రం రాష్ట్ర డైరెక్టర్ ఆదినారాయణ, నాబార్డు డిడిఎం విజయ విహారి, డిసిసిబి మేనేజర్ బాలాజీ, హార్టికల్చర్ అధికారి రెడ్డయ్య ఏస్పిఓ చైర్మన్ మల్లేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని వినతి



పులివెందుల మేజర్‌న్యూస్ : తొలి స్వాతంత్ర సమరయోధుడు, రవిఅస్త మించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి, భరతమాత స్వేచ్ఛ కోసం తిరుగుబాటుచేసి, తన ప్రాణాలను తృణప్రాయంగా వదిలిన దేశమాత ముద్దు బిడ్డ, రెడ్డిజాతి త్యాగధనుడు, 19 శతాబ్దంలోనే భారతదేశంలో మొట్టమొదటి స్వాతంత్ర సమరయోధుడిగా, మొదటి స్వాతంత్రోద్యమమైన సిపాయిల తిరుగు బాటుకు ఊపిరులూనిన మహనీయునిగా పేరుగాంచిన ఉయ్యాలవాడ నరసిం హారెడ్డి కాంస్య విగ్రహాన్ని పులివెందుల పట్టణం రాఘవేంద్ర హాల్ సర్కిల్ లో ఏర్పాటు చేసి స్వాతంత్ర్యోద్యమ త్యాగధనుల చరిత్రనుభావితరాలకు తెలియజెప్పేందుకు అవకాశం కల్పించాలని రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ పులివెందుల నియోజకవర్గ నాయకులు పులివెందుల మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారుమా ట్లాడుతూ పులివెందుల పట్టణ సుందరీకరణలో భాగంగా రోడ్ల వెడల్పు ప్రక్రియ పూర్తయిన వెంటనే, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహాన్ని ఏర్పా టు చేసేందుకు ఆర్సిడిఎస్ సిద్ధంగా ఉందని, త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు . ఈ అంశంపై సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ స్వాతంత్రోద్యమ త్యాగధ నుల విగ్రహాలను పట్టణంలో ఏర్పాటు చేసేందుకు తన వంతు సహాయ సహకారాలు ప్రభుత్వం ద్వారా అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాకరాపురం కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి, రెడ్డికమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ పులివెందుల నియోజకవర్గ నాయకులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, చప్పిడి కృష్ణారెడ్డి, ముత్తుకూరు ప్రదీప్ రెడ్డి , ఓబులరెడ్డి, శివశంకర్ రెడ్డి, హిందూ ఉపాధ్యాయ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఎన్ఆర్వి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ హెచ్ఎంకు ఘన సన్మానం



వేంపల్లె మేజర్‌న్యూస్: స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో పని చేసిన పూర్వ హెచ్ఎం విజయకుమారిని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం పాఠశాల హెచ్ఎం శివ మునెమ్మ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల బృందం ఆమెకు శాలువ, పూలమాలతో మెమోంటో అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం శివమునెమ్మ మాట్లాడుతూ ఇక్కడ పనిచేసిన విజయ కుమారి పాఠశాల రూపురేఖలు మార్చరని, విద్యార్థుల సంఖ్య, క్రమశిక్షణ, విద్యాభివృద్ధికి బాటలు వేశారన్నారు. అలాగే ఆమె చేసిన విధుల పట్ల ఉపాధ్యాయులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



యర్రగుంట్ల మేజర్ న్యూస్ :జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా ప్రమాణస్వీకారం చేసినప్పటి నుండి గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులతో కార్యాలయాలు అయిన గ్రామ సచివాలయాలు రైతు బృహ కేంద్రాలు వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ఏర్పాటు చేయడమే కాకుండా వాటిని ప్రారంభోత్సవానికి ఆయా నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులతో ప్రారంభోత్సవాలు ఘనంగా నిర్వహనలో భాగంగా మండలంలోని చిలమకూరు గ్రామంలో 40 లక్షలతో గ్రామ సచివాలయాన్ని, 21.8 లక్షలతో రైతు భరోసా కేంద్రాన్ని, 17.5 లక్షల విలేజ్ హెల్త్ క్లినిక్, ను వాటిని కలుపుతూ ప్రహరీ గోడ నిర్మాణం కొరకు 20 లక్షలతో నిర్మించిన, మొత్తంగా 1.05 కోటి రూపాయల ప్రభుత్వ కార్యాలయాల సముదాయాన్ని జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులతో పాటు గ్రామ నాయకులు, పోలీస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## మహిళలు మహిళా సాధికారతను సాధించాలి

### ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్.హారిక

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: మహిళలు మహిళా సాధికారత సాధించే దిశలో పయనించాలని ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్.హారిక అన్నారు. గురువారం ప్రొద్దుటూరు పట్టణంలోని వై.ఎమ్.ఆర్ కాలనీలోని అరవింద ఆశ్రమంలో లోకాసమస్త హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇంటర్నేషనల్ లిబరేషన్ సంస్థ ఫౌండర్, నేషనల్ చైర్మన్ జి.పి. నరసింహులు ఆదేశాల మేరకు ఘనంగా ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్.హారిక మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు చాలావరకు వెనుకబడి ఉన్నారని, ముఖ్యంగా మహిళలు మహిళా సాధికారత సాధించే దిశలో పయనించాలని, చట్టాల పైన అవగాహనలు పెంచుకొని తమ హక్కులు తెలుసుకుంటూ ధైర్యంగా ముందుకు సాగాలని వివరించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా హాజరైన అడ్వకేట్, లోకా సమస్త హ్యూమన్ రైట్స్ జిల్లా మహిళా విభాగ లీగల్ అడ్వైజర్ సి.వి.జయలక్ష్మి, గైనకాలజిస్ట్ డాక్టర్ శిల్ప,మాజీ టీటీడీ బోర్డు మెంబర్ చిప్పగిరి ప్రసాద్ రావు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నారని, కానీ కొన్నిచోట్ల మహిళలకు రక్షణ కరువు అయిపోయిందని,మహిళలు తమ హక్కులు పూర్తిగా తెలుసుకొని సమాజంలో ధైర్యంగా ముందుకు సాగిపోవాలని తెలిపారు. లోకా సమస్త హ్యూమన్ రైట్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైస్ చైర్మన్ పి.వీరయ్య యాదవ్, సెక్రటరీ పి.రాము, మహిళా విభాగ వైస్ చైర్ పర్సన్ ఎ.లక్ష్మీ భవాని, రాయలసీమ రీజినల్ జిల్లాల మహిళా విభాగ జనరల్ సెక్రటరీ రెడ్డి ప్రసన్న అలియాస్ రెడ్డమ్మ, రాయలసీమ జిల్లాల జనరల్ సెక్రటరీ జె. శ్రీనివాసులు, కడప జిల్లా మహిళా విభాగ డైరెక్టర్ ఎం. నాగజ్యోతి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలకు హక్కులపై అవగాహన సరిగా లేక ఎంతో వెనుకబాటుతనాన్ని అనుభవిస్తున్నారని, ఎన్నో




అఘాయిత్యాలకు గురవుతున్నారని, మహిళలకు ఏ సమస్యలు ఉన్నా కూడా మా లోకాసమస్త హ్యూమన్ రైట్స్ సభ్యులను సంప్రదించినట్లయితే ఆ సమస్య పరిష్కారమయ్యే దిశగా మా శక్తి మేరకు కృషి చేస్తామని తెలియజేశారు. హైస్కూల్ విద్యార్థినులకు మహిళా దినోత్సవం గురించి వకృత్వ పోటీలు నిర్వహించి బహుమతి ప్రదానం చేశారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసినటువంటి ముఖ్య అతిథులను సన్మానించి, సంస్థ మెమొంటోని అందించి, కేక్ కట్ చేసి, కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ కూడా భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ అరబిందో ఇంటిగ్రల్ స్కూల్ హైస్కూల్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.జ్యోతిర్మయి, బి. ప్రేమ్ జ్యోతి, లోకా సమస్త హ్యూమన్ రైట్స్ సభ్యులు కె.భాస్కర్, ఎం.సుచరిత, విజయమ్మ, బి.లలితమ్మ, ఆర్.సుజాత, అర్చన, జె.చంటి, కె.బాదుల్లా, సి.వి.కళ్యాణ్, పి.రమేష్, ఏ.వి. సుబ్బయ్య, పి.బి.హరి, ఎన్.సుధీర్ కుమార్, ఈ.కళ్యాణ్, ఆర్.గురునందన కుమార్, ఎన్.రామసుబ్బయ్య, ఎన్.విజయలక్ష్మి, హై స్కూల్ పిల్లలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టా సమక్షంలో వైకాపా నుండి టిడిపిలో చేరిక



మైదుకూరు మేజర్ న్యూస్ : మైదుకూరు నియోజకవర్గం లోని చాపాడు మండలం సిద్ధారెడ్డి పల్లె గ్రామపంచాయతీ పరిధిలోని సిద్ధారెడ్డి పల్లె మరియు ద్వారకా నగరానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దిరెడ్డి గారి రాఘవరెడ్డి, నంద్యాల వెంకటసుబ్బారెడ్డి, కామనూరు ఓబయ్య మాజీ సర్పంచ్, నంద్యాల ఈశ్వర్ రెడ్డి, గౌరు సుబ్బారెడ్డి, బుచ్చిరెడ్డి గారి చిన్న వీరారెడ్డి, నల్లగొండలో గారి వెంకటసుబ్బారెడ్డి, బుచ్చిరెడ్డి గారి వీరారెడ్డి, బుచ్చిరెడ్డి గారి శ్రీనివాసులురెడ్డి, అల్లాడుపల్లె వీరయ్య పిచ్చిపాటి, శ్యాంసుందర్ సోమిరెడ్డి, గుర్రప్ప ఒనిపెంట వీరారెడ్డి, బుచ్చిరెడ్డి గారి వీరారెడ్డి, బాబయ్య, బుచ్చిరెడ్డి గారి నడిపి వీరారెడ్డి, కామనూరు పుల్లయ్య, పొద్దుటూరు దస్తగిరి, కామునూరు ఓబులేసు, వెంకటసుబ్బయ్య, చిన్న సుబ్బరాయుడు దప్పిలి ,ఎం వెంకటసుబ్బయ్య సారక్క సత్తయ్య ,గుడిపాటి పెద్ద నరసింహులు, గుడిపాటి చిన్న నరసింహులు, ప్రొద్దుటూరు వీరయ్య, జామవరం కేశవరెడ్డి ,మరియు వారి అనుచర వర్గం ప్రొద్దుటూరులోని పుట్టా సుధాకర్ యాదవ్ గారి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగినది.ఈ కార్యక్రమంలో చాపాడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లవోలు సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ద్వాశల దుర్వి రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి మేకల బాబు, రవిశంకర్ రెడ్డి, ప్రతాప రెడ్డి ,సుబ్బిరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 7వ వార్డులో నేను సిద్ధం నా బూత్ సిద్ధం కార్యక్రమం



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని 7వ వార్డు నందు నేను సిద్ధం – నాబూత్ సిద్ధం కార్యక్రమం కౌన్సిలర్ లత సుధాకర్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జేసిఎస్ కన్వీనర్ అనంత మునిశేఖర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరుగబోవు శాసనసభ సంగ్రామానికి పార్టీ శ్రేణులను సమాయత్తం చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేను సిద్ధం – నా బూత్ సిద్ధం కార్యక్రమానికి నాంది పలికారన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేద ప్రజలకు ముఖ్యమంత్రి అండగా నిలిచారని కొనియాడారు.అర్హులైన వారందరికీ నేరుగా సంక్షేమ పథకాల లబ్ధిని చేకూరుస్తున్నారన్నారు.ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలన్నారు.ఎంపీగా మిథున్ రెడ్డిని,ఎమ్మెల్యేగా నిస్సార్ అహ్మద్ ను గెలిపించుకునేందుకు బూత్ స్థాయిలో మేము సిద్ధంగా ఉన్నామని,మరోసారి ముఖ్యమంత్రిగా జగన్ ను గెలిపించేందుకు ప్రజల సిద్ధం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు,గృహసారథులు,వాలంటీర్లు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే



ప్రొద్దుటూరు, మేజర్న్యూస్: ప్రొద్దుటూరు పట్టణ వాసులతో పాటు, జమ్మలమడుగు, రైల్వే స్టేషన్ కు తదితర ప్రాంతాలకు వెళ్ళే ప్రజల కోసం అనువైన స్థలంలో రెస్టారెంట్ ఏర్పాటు శుభ పరిణామమని ఎమ్మెల్యే రాచ మల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని చౌటపల్లె గ్రామంలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైసీపీ నాయకులు మార్తల చంద్రఓబుళ రెడ్డి ఏర్పాటు చేసిన మార్తల ఫ్యామిలీ రెస్టారెంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల వారికి అనువైన స్థలంలో ఈ రెస్టారెంట్ ఏర్పాటు చేశారన్నారు. మార్తల వారి ఈ రెస్టారెంట్ అభివృద్ధి చెందాలని, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీలకు మోసం చేసింది జగనే
### తెలుగుదేశం పార్టీ శ్రేణులు

పులివెందుల అర్బన్, మేజర్ న్యూస్ : గత ఎన్నికల్లో బీసీలకు మాయ మాటలు చెప్పి, దారుణంగా మోసం చేశాడు ఈ జగన్ రెడ్డి. చంద్రబాబు , పవన్ కళ్యాణ్ విడుదల చేసిన బీసీ డిక్లరేషన్ తో బీసీల అభివృద్ధికి, ఆర్థికంగా ఎదిగేలా చేయడమే లక్ష్యంగా వారి జీవితాలలో కొత్త వెలుగులు నింపేలా కృషి చేస్తామని చెప్పిన తెలుగుదేశం పార్టీ కడప జిల్లా పార్లమెంట్ కార్యదర్శి గడ్డం అమర్నాథ్ యాదవ్, కడప పార్లమెంట్ బిసి సెల్ ఉపాధ్యక్షులు లోమడ మురళి యాదవ్, టిఎన్టియూసి పార్లమెంట్ ఉపాధ్యక్షుడు రాగిపేట అమీర్ భాష, పేర్కొన్నారు. బుధవారం పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు నరకం చూపించిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది జగన్ ప్రభుత్వమే.. బీసీల అభ్యున్నతే లక్ష్యంగా తెచ్చిన ఈ డిక్లరేషన్‌లో పొందుపరిచిన విషయాలను అమలు చేయటానికి టీడీపీ, జనసేన పార్టీలు సిద్ధంగా ఉన్నాయి.

# జగన్ పాలనలోనే బీసీల అభివృద్ధి
## మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్

పులివెందుల అర్బన్ మేజర్న్యూస్ : చంద్రబాబు హయాంలో అన్ని వర్గాల అణచివేత జరిగిందని 600 హామీలలో ఒక్క హామీ కూడా 100% నెరవేర్చలేని ఘనత చంద్రబాబుదే అని బీసీలను అన్ని రకాలుగా అందలం ఎక్కించింది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డినే అని పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక బీసీ నాయకులతో కలిసి ఇటీవల తదేపా జనసేన పార్టీ ప్రకటించినటువంటి బీసీల డిక్లరేషన్ పై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తూ విమర్శలు చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసలు చంద్రబాబు పవన్ లకు బీసీ సభ నిర్వహించే అర్హత లేదు అని, 2014లో అధికారంలోకి రావడానికి చంద్రబాబు 600 పైగా హామీలు ఇచ్చి ఒక్క హామీలు కూడా 100% నెరవేర్చలేదని, బీసీలపై అపార ప్రేమ కురిపిస్తూ బూటకు హామీలు ఇస్తున్నారని, చంద్రబాబు మాటలను బీసీలు నమ్మే పరిస్థితిలో లేరనే పవన్ కళ్యాణ్ నాది పూచి అంటూ హామీ ఇస్తున్నారని ,ఇది దేనికి సంకేతం అని, బీసీలు ఎస్సీలు ఎస్టీలు జడ్జీలుగా పనికిరారు అని, వారికి తెలివితేటలు ఉండవు అని, తమకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సచివాలయానికి వచ్చిన నాయి బ్రాహ్మణులపై మీ తోకలు కత్తిరిస్తానంటూ వేలు చూపించి ఎగతాళి చేసింది చంద్రబాబు నే అని ,బీసీల పిల్లలు పెద్ద చదువులు చదవడానికి అవకాశాలు కల్పించకుండా ఇస్త్రీ పెట్టెలు, మోపులు, కత్తెరలు ఇచ్చి తమ కులవృత్తుల కే పరిమితం చేసింది చంద్రబాబునే అని, ఇలాంటి బీసీల అణచివేత జరిగింది చంద్రబాబు హయాంలో నే అని, దివంగత నేత వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత బీసీల పిల్లలు ఉన్నత చదువులు చదివి విమానాలలో వెళ్లి ఉద్యోగాలు నిర్వహిస్తున్నారని, వైయస్సార్ ఫీజు రీయింబర్స్మెంట్ బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపింది అన్న విషయం విద్యావేత్తల అభిప్రాయమని, 2014లో బీసీలకు 143 హామీలు ఇచ్చి చంద్రబాబు ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు అని, కానీ వాటికీ భిన్నంగా నేడు బీసీలకు 50 ఏళ్లకు పెన్షన్ బీసీలకు కమ్యూనిటీ హాలు నిర్మిస్తామనడం చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెబుతున్నారని, 2014 -19 మధ్య ఒక బీసీ నైనా రాజ్యసభకు పంపకపోవడం పట్ల చంద్రబాబు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో నెరవేర్చని హామీలు ఇచ్చి నేడు బీసీలపై అపార ప్రేమ కురిపిస్తూ కొత్త పథకాలు రూపొందిస్తున్నారని, వీటి అన్నిటిని నమ్మేటువంటి పరిస్థితుల్లో ప్రజలు లేరు అని ,ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ వర్గాలకే ప్రాధాన్యత ఇస్తూ అనేకమైనటువంటి కార్పొరేషన్ పదవులు రాజకీయపరంగా అభివృద్ధి చెందిందుకు మరియు విద్యాపరంగా అభివృద్ధి చెందిందుకు అన్ని రకాల అవకాశాలు కల్పించింది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమే నని రానున్న కాలంలో బీసీలందరూ సంఘటితంగా వైయస్సార్సీపీకే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జె సి ఎస్ ఇంచార్జ్ చంద్రమౌళి, కో ఆప్షన్ దాసరి చంద్రమౌళి, వైకాపా నాయకులు సంపత్, కనక, హేమలత ,ఓబులేసు, ఆదినారాయణచారి ,కొండయ్య, తదితర బీసీ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# సీతారామ ఆలయ నిర్మాణానికి భూమి పూజ
## మున్సిపల్ ఇన్‌చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి

పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ : సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఆలయ నిర్మాణాలకు సహకరిస్తామని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని చిన్న రంగాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామ ఆలయ నిర్మాణ భూమి పూజకు ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ఏపీ సివిల్ సప్లయర్స్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప తదితరులు హాజరై కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా వైఎస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ సాంప్రదాయాలకు చిహ్నంగా నిలిచే ఆలయాల నిర్మాణానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రాధాన్యతనిస్తూ అనేక మొత్తంలో నిధులు వెచ్చించి నూతన ఆలయాలు మరియు పురాతన ఆలయాల పునరుద్ధరణ కార్యక్రమాలను విరివిగా చేపట్టడం జరుగుతుందని వాటిలో భాగంగా చిన్న రంగాపురం గ్రామంలో ప్రజల ఆకాంక్షల మేరకు కౌన్సిలర్ బండి శివలక్ష్మి అభ్యర్థన మేరకు నూతన ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించడం శుభపరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోడి రమణ జే సి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్ అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ వైకాపా నాయకులు చెన్నారెడ్డి కొండయ్య పద్మనాభ రెడ్డి వెంకట్రామిరెడ్డి తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# వైసీపీ ప్రభుత్వంలోనే విద్యా విధానంలో మార్పులు : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యా విధానంలో సమూల మార్పులు చోటుచేసుకున్నాయని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 17 వ వార్డులో ఎన్నికల ప్రచారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నిర్వహించారు. ఉదయం 7:15 నిమిషాలకే ప్రచారం ప్రారంభమైంది. 17వ వార్డ్ కౌన్సిలర్ చింతకుంట సరిత, ఇంచార్జ్ జయలింగారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. 17వ వార్డు ప్రజలు కార్యకర్తలు నాయకులు భారీగా తరలివచ్చారు. ఏ గడప తొక్కిన జగనన్న సంక్షేమ పథకాల లబ్ధితో చిరునవ్వుతో స్వాగతం పలికిన 17 వ వార్డు ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి, తనయుడు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికలలో ప్రజలంతా ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే గా తనను, సీఎంగా జగన్ మోహన్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 17 వార్డు నడింపల్లె లో వార్డు కౌన్సిలర్ సరిత, ఇంచార్జ్ జయ లింగారెడ్డి ఆధ్వర్యంలో తాము వార్డులో పర్యటించగా అధిక శాతం పేద, మధ్య తరగతి ప్రజలు నివసించే ఈ వార్డులో జగన్ పాలనలో జరిగిన సంక్షేమం, పేదరిక నిర్మూలనకు చేసిన కృషి, నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి, తమ స్థానిక నాయకత్వ పటిమ చూసి తిరిగి తమనే గెలిపించేందుకు ప్రజలు సిద్ధమయ్యారని వివరించారు. నాడు ౧ నేడు, జగనన్న గోరు ముద్ద,



జగనన్న విద్యా కానుక, కంటి వెలుగు, అమ్మబడి పథకాల వలన విశేష ఆదరణ ప్రజల నుండి లభించిందన్నారు. 17వ వార్డులో దాదాపు 28 కోట్ల రూపాయల సంక్షేమం, 2 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, వైసీపీ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్ రాజేష్, శశిధర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, అశోక్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఆధాకు చర్యలు చేపట్టాలి

### విద్యుత్ వృధాను అరికట్టాలి - బకాయిల వసూళ్లలో నిర్లక్ష్యం తగదు - విద్యుత్ శాఖ ఎస్.ఈ రమణ



రాజంపేట మేజర్ న్యూస్ : యూనిట్ రూ 8.60 పైసలుతో కొనుగోలు చేసి ప్రజలకు సరఫరా చేస్తున్నామని, కావున పగటిపూట వీధిలైట్లు వెలగకుండా తగు చర్యలు తీసుకొని విద్యుత్ వృధాను అరికట్టి బకాయిల వసూళ్లలో నిర్లక్ష్యం వహించకుండా చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారి సూపరిండెంట్ ఇంజనీర్ ఎస్.రమణ మండల క్షేత్రస్థాయి అధికారులకు తెలియజేశారు. గురువారం రాజంపేట విద్యుత్ డివిజన్ పరిధిలోని సిద్దవటం, ఒంటిమిట్ట, నందలూరు, రాజంపేట, పెనగలూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లె, చిట్వేలి, కోడూరు మండల క్షేత్రస్థాయి అధికారులతో రాజంపేట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విద్యుత్తు కార్యాలయంలో ప్రగతి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఈ రమణ మాట్లాడుతూ పనులు పూర్తయిన వెంటనే వర్క్ ఆర్డర్లు పూర్తి చేయాలని లేని పక్షంలో ఏమాత్రం ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు. వర్క్ ఆర్డర్లు నిర్ణిత సమయంలో క్లోజ్ చేయకపోతే సంబంధిత అధికారి వ్యక్తిగత ఖాతా నుండి వర్క్ ఆర్డర్ల పైకాన్ని వసూలు చేయడం జరుగుతుందని తెలిపారు. అవసరమైతే వారిపై చట్టపరంగా ఆస్తుల దుర్వినియోగం కింద క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. విద్యుత్ బకాయిలు అత్యధికంగా పేరుకుపోయి ఉన్నాయని వాటి వసూలు పై దృష్టి సారించి త్వరితగతిన వసూళ్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు కొత్త వ్యవసాయ సర్వీసుల విడుదల మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. రాజంపేట డివిజన్ పరిధిలో ట్రాన్స్ఫార్మర్ వైఫల్యాలు అధికంగా ఉన్నాయని, వీటిని తగ్గించుటకు అవసరమైన చోట కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసుకొని మరియు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ పొలాలకు విద్యుత్తు కంచెను ఏర్పాటు చేయడం చట్టరీత్యా నేరమని తద్వారా అంతరాయాలు ఏర్పడడమే కాకుండా విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నందున ప్రజలను చైతన్యవంతులను చేసి విద్యుత్ కంచెలను నిర్మూలించాలని తెలిపారు. విద్యుత్ సరఫరా లో ఎటువంటి అంతరాయాలు లేకుండా ముందు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సైన్యంలా పని చేస్తేనే ఫలితాలు ఉంటాయని, విధులలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తప్పవని ఘాటుగా హెచ్చరించారు. ఈ సమావేశంలో రాజంపేట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఏఈలు, జేఈలు, అకౌంటు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 21వ రోజు ఎన్నికల ప్రచార హోరు



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: 24వ వార్డు ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకే తమ మద్దతని ఏకపక్షంగా తెలిపారు. గురువారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి, తనయుడు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి 24 వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం ఏడు గంటల 25నిమిషాలకు ఎన్నికల ప్రచారం ప్రారంభమవ్వగా, వార్డు కౌన్సిలర్ షేక్ కమల్ భాష, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. ఏపి గడప తొక్కిన జగనన్న సంక్షేమ పథకాల లబ్ధితో 24 వ వార్డు ప్రజలు సంతోషంగా మళ్లీ ఎమ్మెల్యేగా రాచమల్లు ను, సీఎంగా జగన్ మోహన్ రెడ్డిని గెలిపించుకుంటామని 24 వ వార్డు ప్రజలు తెలిపారు. రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మంచి చేసి ఉంటేనే వైసీపీని ఆదరించాలని కోరారు. రానున్న ఎన్నికలలో ప్రజలంతా ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే గా తనను, సీఎంగా జగన్ మోహన్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. నాడు ం నేడు, జగనన్న గోరు ముద్ద, జగనన్న విద్యా కానుక, కంటి వెలుగు, అమ్మఒడి పథకాల వలన విశేష ఆదరణ ప్రజల నుండి లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్టీసిపిఎ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, వైసీపీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రానున్నది టిడిపి జనసేన ప్రభుత్వమే - మాజీ ఎమ్మెల్యే వరద



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: రావున్నది టిడిపి జనసేన ప్రభుత్వమే అని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. గురువారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన కలిసి దాదాపు 140 స్థానాలు కైవసం చేసుకొని అధికారం చేజిక్కించుకుంటాయని, రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి అరాచకపాలన ముగిసిపోయిందని వివరించారు. వైసీపీ పాలనలో అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మారిందన్నారు. పరిపాలన చేసే సచివాలయాన్ని సైతం కుదవపెట్టేశారని విమర్శించారు. టిడిపి కడప పార్లమెంట్ అభ్యర్థిగా కొత్తవ్యక్తి గెలవబోతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు మంత్రులు సైతం జగన్ ను వీడి తెలుగుదేశంపార్టీలో చేరుతున్నారని గుర్తు చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వాలంటీర్లకు, కొన్ని సంఘాలకు వైసిపి నాయకులు బహుమతులను ఇస్తున్నారని, ఇచ్చిన గృహాలకే మళ్లీ పట్టాలను పంపిణీచేయడం ఎన్నికల వేల కపట నాటకాలే అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఎక్కడా వైసిపి ఉండదని గతంలో వారి గెలుపుకు సహకరించిన ప్రశాంత్ కిషోర్ చెప్పున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అమీర్ బాషు, మాజీ టిడిపి పట్టణాధ్యక్షులు ఘంటసాల వెంకటేశ్వర్లు, జనసేన నాయకులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: మహిళలు అన్ని రంగాలలో రాణించాలని సివిల్ ఇంజనీరింగ్ సహాయ ఆచార్య ఎం.వి. సౌజన్య తెలిపారు. స్థానిక కొర్రపాడు రోడ్డు లోని వై.ఎస్.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ముందుస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల డీన్ ప్రొఫెసర్ కె.వి. రమణయ్య, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి జయరామి రెడ్డి, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి జయచంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఎం.వి. సౌజన్య సమన్వయ కర్తగా వ్యవహరించారు. కళాశాల డీన్ మాట్లాడుతూ తల్లి, స్త్రీ మూర్తిగా తన భాధ్యతలు ఎలా సమకూరుస్తారో వివరించారు. సౌజన్య మాట్లాడుతూ మన భారతదేశంతో పలు రంగాలలో మగ వారితో సమానంగా స్త్రీలకు కూడ సమాన హక్కులు, చదువులో రిజర్వేషన్లు కల్పించారని వాటిని చక్కగా వినియోగించుకోవాలన్నారు. అంతర్జాతీమ మహిళా దినోత్సవమును పురస్కరించుకుని కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, వకృత్వ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహు మతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ఎన్. యస్. యస్. ప్రోగ్రామ్ అధికారులు ప్రదీప్ కుమార్ రెడ్డి, కరణ్, ఎల్. హరనాధరెడ్డి, అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## ఆడపడుచులకు సామూహిక సీమంతం




ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: మార్చి 8న మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ జి.వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో ఆయన సతీమణి మౌనిక రెడ్డి, సోదరి హరిత గురువారం స్థానిక పద్మశాలి కళ్యాణ మండపంలో ప్రొద్దుటూరు పట్టణంలోని పలువురు మహిళలకు సామూహిక సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మౌనిక రెడ్డి మాట్లాడుతూ మహాశక్తి పథకం ద్వారా తెలుగుదేశం - జనసేన కూటమి ప్రభుత్వం మహిళలకు ఆర్థిక స్వావలంబన, సహకారం చేకూరేలా దీపం పథకం, ఆడబిడ్డ నిధి, ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం లాంటి అద్భుత పథకాలను తీసుకొచ్చారని వివరించారు. ప్రొద్దుటూరు ఆడపడుచులకు మన ప్రవీణ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా మహిళా చేయూత ద్వారా ఉద్యోగ అవకాశాలు, ఉపాధి కల్పించడానికి సరికొత్త ప్రణాళికతో మీ ముందుకు రాబోతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు పట్టు వస్త్రాలు,పండ్లు, గాజులు తొడిగి శాస్త్రోక్తంగా సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ మహిళా అధ్యక్షురాలు బోగా లక్ష్మీనారాయణమ్మ, కడప పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు కోట శ్రీదేవి, 41 వార్డ్ శూలం లక్ష్మీదేవి, 40 వార్డ్ పల్లా లక్ష్మీదేవి, మాజీ కౌన్సిలర్ నూర్జహాన్, 28 వార్డ్ లక్ష్మీదేవి, 31 వార్డ్ మెరువా నీలిమ, 36 వార్డ్ కృష్ణవేణి, నందం లక్ష్మీదేవి, బొమ్మిశెట్టి భాను మతి, 35 ఎర్రమరెడ్డి అమ్మని, ఇట్టె చౌడమ్మ, ఇండ్ల లక్ష్మి లిఖిత, తదితరులు పాల్గొన్నారు.

## వికాస్ విహార్ లో దేవయజ్ఞం



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: రాష్ట్రీయ సేవా సమితి (రాస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వికాస్ విహార్ నందు గురువారం దివ్యాంగ చిన్నారుల క్షేమం కోసం దండపాణి వారు దేవయజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా రాస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం నుండి రాస్ ఈ వికాస్ విహార్ పాఠశాలకు లీజు వసతి కూడా కల్పించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీనరసయ్య, వికాస్ విహార్ సభ్యులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి కోసమే తన తపన - ఎమ్మెల్యే



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ప్రజా సేవ, నియోజకవర్గ అభివృద్ధి కోసమే తన తపన అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన రామేశ్వరంలో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణ ప్రజల దాహార్తి తీర్చేందుకు 150 కోట్ల రూపాయలతో అమృత్ పథకం కింద పైపులైన్ ఏర్పాటు, నూతన ట్యాంక్ ల నిర్మాణంతో పాటు పైప్ లైన్ ఆధునికరణ చేసి నీటి సమస్యను తొలగించామని వివరించారు. మరో ప్రధాన సమస్య పారిశుధ్యం అని తాను ప్రతిపక్ష నాయకుడిగా దీని కోసం పోరాడానని, గత పాలకులలో చలనం లేదన్నారు. అందుకే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కాల్వల వెడల్పు లోతును పెంచి, చిన్న కాల్వల నుండి నీరు పెద్ద కాల్వల లోకి వెళ్లేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. మరో 9 నెలల్లో ఈ పనులన్నీ పూర్తి కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, వైస్ ఛైర్మన్ సి.ఎస్.ఖాజామొహిద్దీన్, కౌన్సిలర్ పాతకోట మునివంశీధర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.